
www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 03 సంచిక : 60 పేజిలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com ఆదివారం 01 - 06 - 2025
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla, Karimnagar,



దేశంలో 3,395 కరోనా కేసులు.. ఆందోళన అవసరం లేదంటున్న నిపుణులు

# ధనిక రాష్ట్రాల కంటే ఏపీనే గ్రేట్

- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- కాట్రేనికోన మండలం చెయ్యేరులో పింఛన్ల పంపిణీ
- ధనిక రాష్ట్రాల కంటే ఏపీలోనే ఎక్కువ పింఛన్లు ఇస్తున్నామన్న సీఎం
- దేశంలోనే అత్యధికంగా పింఛన్ లు ఇచ్చే రాష్ట్రం ఏపినే
- ప్రతి నెల 64 లక్షల మందికి ఇంటి వద్దే పింఛన్ పంపిణీ
- కోనసీమ జిల్లా చేయ్యేరు బహిరంగ సభలో చంద్రబాబు వెల్లడి




ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరులో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. అనంతరం చెయ్యేరులో ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. పింఛన్లు పెంచుతామని చెప్పి... ఇచ్చినమాట నిలబెట్టుకున్నామని చంద్రబాబు అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం - మిగతా 7 లో



# పేదలకు నిత్యావసరాలు అందించడమే లక్ష్యం



### వైఎస్సార్సీపీ ప్రభుత్వం రేషన్ దుకాణాలు మూసేసింది
### జూన్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాప్‌ల ద్వారా నిత్యావసరాలు
### ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు సేవలు

ప్రతీ పేద కుటుంబానికి జూన్ 1 నుంచి చౌకధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరకులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రేషన్ సరుకులు అందక ఇబ్బందులు: పేదలకు రేషన్ సరకులు అందించే చౌకధరల దుకాణాలను - మిగతా 7 లో

## భారత యుద్ధ విమానాలకు
# నష్టం వాస్తవమే

- భారత్‌కు చెందిన 6 ఫైటర్ జెట్లను కూల్చివేసినట్లు పాక్ చేస్తున్న వాదనను మాత్రం ఆయన తోసిపుచ్చారు
- భారత్ కోల్పోయిన యుద్ధ విమానాలపై సీడీఎస్ స్పందించడం ఇదే తొలిసారి కావావడం గమనార్హం
- విమానాలను కోల్పోవడం కంటే దానికి గల కారణాలు కనుగొనడం ముఖ్యం
- సీడీఎస్ జనరల్ చౌహాన్



ఆపరేషన్ సిందూర్ తరువాత భారత్, పాక్ మధ్య జరిగిన సైనిక ఘర్షణల్లో యుద్ధ విమానాలకు నష్టం జరిగినట్లు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే ఎన్ని యుద్ధ విమానాలకు నష్టం వాటిల్లింది, ఎంత మేరకు లాస్ జరిగింది అనేది ఆయన చెప్పలేదు. కానీ భారత్‌కు చెందిన 6 ఫైటర్ జెట్లను కూల్చివేసినట్లు పాక్ చేస్తున్న వాదనను మాత్రం ఆయన తోసిపుచ్చారు - మిగతా 7 లో

# దేశభద్రతకు కవచంగా నారీశక్తి

- ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నం
- దేశచరిత్రలోనే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన అతిపెద్ద, విజయవంతమైన ఆపరేషన్ ఆపరేషన్ సిందూర్
- సైన్యం మొదటిసారి మహిళల కోసం రక్షణ ద్వారాలు తెరిచింది
- ఫైటర్ జెట్లు మొదలుకొని ఐఎన్ఎస్ విక్రాంత్ వరకు మహిళా అధికారులు సత్తా చాటుతున్నారు
- ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యలు



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పరాక్రమానికి చిహ్నంగా నిలిచినట్లు ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తుపాకీ గుళ్లకు ఫిరంగి గుళ్లతో బదులు ఇవ్వనున్నట్లు పాకిస్థాన్‌కు హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ దేశచరిత్రలోనే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేపట్టిన అతిపెద్ద, విజయవంతమైన ఆపరేషన్ అని అన్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, సైన్యం మొదటిసారి మహిళల కోసం రక్షణ ద్వారాలు తెరిచిందని తెలిపారు. నారీశక్తి దేశభద్రతకు కవచంగా మారిందని ప్రశంసించారు. దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ఇప్పుడు ప్రపంచమంతా చూస్తోందన్నారు. ఇందుకోసం గత పదేళ్లలో తమప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందని ప్రధాని మోదీ తెలిపారు. "దేశరక్షణలో మహిళల సామర్థ్యాన్ని ప్రపంచమంతా చూస్తోంది. ఇందుకోసం గత పదేళ్ల ప్రభుత్వం ఎన్నోచర్యలు తీసుకుంది. పాఠశాలల నుంచి యుద్ధభూమి - మిగతా 7 లో

# దేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

అసోంలో ఐదుగురు మృతి
బంగాళాఖాతంలో అల్పపీడనం
ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు
ఈశాన్య రాష్ట్రాల్లో 20 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం




# గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

- గోశాలల ఏర్పాటుకు కమిటీ ఏర్పాటు
- 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండాలి
- పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం
- కావాల్సిన స్థలాలను గుర్తించాలని ఆదేశాలు
- గోశాల నిర్వహణ, పశువుల సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించా



**హైదరాబాద్ :** గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. మొదటి దశలో వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. - మిగతా 7 లో

# కేసీఆర్‌కు ఒక కన్ను బీఆర్ఎస్ రెండో కన్ను జాగృతి

- తెలంగాణ ప్రజల గొంతుక జాగృతి సంస్థ అని పేర్కొన్న కవిత
- జాగృతి ఇంకా పెద్ద ఎత్తున విస్తరించుకొని
- ముందుకెళ్లనున్నట్లు వెల్లడి
- జూన్ 4న ఇందిరాపార్క్ మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించిన కవిత
- జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం
- ఎందుకు తెస్తున్నారని, రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం
- తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా?
- అది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్ అని ధ్వజమెత్తారు



# సంపాదకీయం

## గెలుపోటములు

తాత్కాలికమే కావచ్చును కానీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సత్వర ఉపశమనం దక్కింది. నీకేమీ విశేషాధికారాలు లేవు విదేశీవాణిజ్యంతో చిత్తంవచ్చినట్టు ఆడుకోవడానికి అంటూ అమెరికా వాణిజ్య న్యాయస్థానం ట్రంప్ దూకుడుకు అడ్డుకట్టవేసిన మరునాడే అప్పీల్ కోర్టులో ఆయనకు ఉపశమనం లభించింది. జిమ్మీకార్టర్ కాలంలో తయారైన, అనంతరం ఏ అమెరికా అధ్యక్షుడూ వినియోగించని ఓ ఆర్థిక అత్యయిక చట్టాన్ని ఆయుధంగా వాడి, ఏకంగా 180దేశాలతో సుంకాల యుద్ధం చేసిన, చేస్తున్న అమెరికా అధ్యక్షుడికి తన అధికారాల పరిమితులేమిటో తెలియదని అనుకోలేం. న్యాయకోవిదులు, వాణిజ్య నిపుణులు ఆయనకు మంచిచెడ్డలు చెప్పి, దేశానికి కీడు చేస్తున్నావని హెచ్చరించేవుంటారు. కానీ, అమెరికాను దోచుకుంటున్న మిగతా ప్రపంచం మెడలు వంచిన యోధుడుగా, రక్షకుడుగా తన ప్రజలకు కనిపించడం ప్రధానం కనుక, ఆయన ఎంతవరకైనా పోతాడు. రాజ్యాంగంతో సహా సమస్తవ్యవస్థలనూ కాదంటాడు. అధ్యక్షుడుగా ఎన్నికల్లో ఓడినాకూడా ప్రజాతీర్పును తప్పుబట్టి, తన అభిమానులను చట్టసభలమీదకు ఉసిగొల్పిన ఉదంతం అంతసులభంగా మరిచిపోయేది కాదు. మిగతా ప్రపంచంతో పోరాడుతున్నానంటున్న తమ అధ్యక్షుడిమీద అమెరికాలోని చిన్నాచితకా వాణిజ్య సంస్థలు, వేదికలు, వ్యక్తులు, రాష్ట్రాలు న్యాయపోరాటానికి నడుంబిగించాయి కనుక, ఈ వ్యవహారం ఇప్పట్లో తెగేది కాదు. అప్పీల్ కోర్టు ఆదేశాలు ట్రంప్‌కు ఉపశమనం ఇస్తే, ట్రేడ్‌కోర్టు తీర్పు మిగతా ప్రపంచానికి ఉత్సాహాన్నిచ్చింది. ట్రేడ్‌కోర్టు తీర్పులో ట్రంప్‌కు కుట్రలూ, రాజకీయాలు, తనపట్ల ద్వేషం కనిపించాయి. కానీ, వైట్‌హౌస్ అత్యవసరంగా వినియోగంలోకి తెచ్చిన ఆ చట్టం అధ్యక్షుడికి అమెరికన్ కాంగ్రెస్‌ను అతిక్రమించి వాణిజ్యనిర్ణయాలు తీసుకొనే విశేషాధికారాలనేమీ ఇవ్వలేదని ట్రేడ్‌కోర్టు తేల్చింది. 'లిబరేషన్ డే' పేరిట ఆయన అక్షరక్రమంలో ఒక్కోదేశం పేరూ చదువుతూ వాటిమీద విధించిన సుంకాలశాతాన్ని ఏప్రిల్ 2న ప్రకటించిన ఆ దృశ్యం ఎన్నటికీ మరిచిపోగలిగేది కాదు.చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలను మాదకద్రవ్యాల అక్రమ రవాణాపేరిట మరింత శిక్షించడమే కాక, చివరకు మనుషులు లేని ద్వీపాలను కూడా ఆయన వదల్లేదు. ఈ క్రమంలో ప్రపంచవాణిజ్యాన్ని, గొలుసుకట్టు వ్యవస్థలను తుత్తునియలు చేశాడు. ప్రపంచమార్కెట్లన్నీ తలకిందులై లక్షలాదికోట్లు హరించుకుపోయేందుకు కారణమైనాడు. ఈ సుంకాలు, ప్రతీకార సుంకాల యుద్ధం సాగుతూండగానే, తన దెబ్బకు మిగతా ప్రపంచమంతా లొంగివచ్చిందని, దేశాలన్నీ ఒప్పందాలకు దిగివస్తున్నాయని ఆయన చెప్పాడు. కానీ, ట్రంప్ నిర్ణయాల పర్యవసానాలను తాము ఎదుర్కోవాల్సివస్తున్నదని, తమకు అవి భారంగా పరిణమించాయని రాష్ట్రాలు వాదిస్తున్నాయి. సరఫరాలు నిలిచిపోయి ఆర్థికంగా అపారనష్టం కలుగుతోందని, ఉత్పత్తులు అందక వినియోగదారులకు ఇబ్బంది కలుగుతోందని అంటున్నాయి. బడుగులను కొట్టి బిలీనియర్లకు దోచిపెట్టేందుకే ట్రంప్ ఈ ఎత్తుగడ వేశారని విమర్శకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో, వాణిజ్యానికి సంబంధించి ట్రంప్‌కు చిత్తంవచ్చిన నిర్ణయాలు తీసుకొనే అధికారం లేదని, అమెరికన్ కాంగ్రెస్‌ను దాటిపోవడం శుద్ధతప్పని ట్రేడ్‌కోర్టు చెప్పడం బాగుంది. అమెరికా యాభైయేళ్ళుగా వాణిజ్యలోటు ఎదుర్కొంటున్నదనీ, విశేషాధికారాలు ప్రయోగించాల్సినంత అత్యవసర స్థితి ఏమీ లేదనడం మరీ బాగుంది. మిగతా ప్రపంచంతో వాణిజ్యయుద్ధాన్ని ఆరంభించి, ఉద్రిక్తతలు పెంచిన ట్రంప్ ప్రభుత్వం న్యాయస్థానంలో మాత్రం తాను వాణిజ్యాన్ని వాడి యుద్ధాలు ఆపుతున్నానని, సుంకాలను సంధించి శాంతిని సాధిస్తున్నానని విచిత్రమైన వాదనలు చేసింది. భారత్-పాక్ ఘర్షణలను కూడా అందుకు నిస్సిగ్గుగా వాడుకుంది. దేశ అత్యయిక స్థితిని ఎలా ఎదుర్కోవాలో ఎన్నికకాని న్యాయమూర్తులకు ఏమి తెలుసంటూ ట్రంప్ బృందం అహంకారంతో వ్యాఖ్యానిస్తోంది. లేని అధికారాలను దఖలుపరచుకొని, అమెరికా ఆర్థిక, వాణిజ్య భవిష్యత్తును ప్రభావితం చేసే కీలకమైన నిర్ణయాలను వీసమెత్తు చర్చలేకుండా ఓవల్ ఆఫీసులో కూర్చుని ఏకపక్షంగా తీసుకుంటున్న ట్రంప్‌కు ఏ అనుభవం ఉన్నదో మరి. ఇప్పటివరకూ నోరుమెదపని అమెరికన్ కాంగ్రెస్ ఇప్పటికైనా చొరవచూపి తన ఉనికిని కాపాడుకుంటే బాగుంటుంది.

## లైట్ తీసుకున్నారో ప్రాణాలే పోతాయ్ 5 ప్రమాదకరమైన కాలేయ వ్యాధులు ఇవే



కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. జీర్ణక్రియ, నిర్విషీకరణ, జీవక్రియలో ప్రధానమైన కాలేయం అనారోగ్యానికి గురైనప్పుడు లేదా దెబ్బతిన్నప్పుడు, ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమవుతుంది.. అనేక కొత్త వ్యాధులు అభివృద్ధి చెందడం ప్రారంభమవుతుంది.. ఇది జీవితానికి ముప్పు కలిగిస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కూడా కావొచ్చు.. మనం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే, మనం కాలేయ ఆరోగ్యాన్ని అన్ని విధాలుగా జాగ్రత్తగా చూసుకోవాలి. అయితే.. ప్రమాదకరమైన 5 కాలేయ వ్యాధులు ఏమిటి..? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి..

**అత్యంత ప్రమాదకరమైన కాలేయ (లివర్) వ్యాధులు ఇవే..**

**లివర్ సిర్రోసిస్:**

సిర్రోసిస్ అంటే కాలేయ కణజాలంపై విస్తృతమైన మచ్చలు ఏర్పడటం.. దీర్ఘకాలిక మద్యపానం లేదా హెపటైటిస్ వంటి పరిస్థితుల వల్ల కలిగే దీర్ఘకాలిక నష్టం దీనికి కారణం.. ఆరోగ్యకరమైన కణాల స్థానంలో మచ్చ కణజాలం రావడంతో, కాలేయ పనితీరు తగ్గుతుంది.. దీని వలన అలసట, వాపు, కామెర్లు.. అంతర్గత రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దాని అధునాతన దశలలో.. సిర్రోసిస్ కాలేయ వైఫల్యం లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది.

**హెపటైటిస్ బి, సి:**

హెపటైటిస్ బి, సి ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు కాలేయం వాపునకు కారణమవుతాయి.. వెంటనే చికిత్స చేయకపోతే దీర్ఘకాలిక రూపంలోకి వెళ్ళవచ్చు. దీర్ఘకాలిక హెపటైటిస్ బి లేదా సి కాలేయాన్ని సంవత్సరాల తరబడి నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది.. ఇది సిరోసిస్ లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఈ రెండు వైరస్‌లు తల్లి నుండి బిడ్డకు సోకిన రక్తం ద్వారా, అసురక్షిత లైంగిక సంబంధం ద్వారా లేదా ప్రసవ సమయంలో వ్యాపిస్తాయి.

**నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ :**

నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. క్లుప్తంగా చెప్పాలంటే ఆల్కహాల్ తీసుకోకుండా కాలేయంలో అదనపు కొవ్వు పేరుకుపోయినప్పుడు సంభవిస్తుంది. దీనికి కారణాలు ఊబకాయం, మధుమేహం, సరైన ఆహారం లేకపోవడం. నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్ (%చీూూ౦%) అని పిలువబడే దాని తీవ్రమైన రూపంలో.. ఇది సిరోసిస్, కాలేయ వైఫల్యానికి దారితీస్తుంది.

**లివర్ క్యాన్సర్:**

ఈ వ్యాధిని హెపాటోసెల్యులర్ కార్సినోమా అని కూడా అంటారు. హెపటైటిస్ లేదా సిర్రోసిస్ వంటి దీర్ఘకాలిక కాలేయ వ్యాధి ఉన్నవారిలో ఇది తరచుగా అభివృద్ధి చెందుతుంది. కాలేయ క్యాన్సర్ దూకుడుగా ఉంటుంది.. ఆలస్యంగా నిర్ధారణ అయితే, ఆ వ్యక్తి జీవించడం కష్టమవుతుంది. దీని లక్షణాలలో కడుపు నొప్పి, బరువు తగ్గడం, కామెర్లు ఉండవచ్చు.

**తీవ్రమైన కాలేయ వైఫల్యం:**


తీవ్రమైన కాలేయ వైఫల్యం.. ఈ పరిస్థితి చాలా అరుదు.. కానీ ఇది ఎవరికైనా జరిగితే, పరిస్థితి తీవ్రంగా మారుతుంది. దీని ఫలితంగా కాలేయ పనితీరు వేగంగా కోల్పోతుంది. ఇది తరచుగా కొన్ని రోజుల్లోనే కనిపిస్తుంది. ఇది మందుల అధిక మోతాదు (పారాసెటమాల్ వంటివి), వైరల్ ఇన్ఫెక్షన్లు లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధుల వల్ల కావచ్చు. మీరు మీ ప్రాణాలను కాపాడుకోవాలనుకుంటే, వెంటనే చికిత్స చేయించుకోవాలి. కాలేయానికి సంబంధించి మీరు ఏదైనా సమస్యతో బాధపడుతుంటే.. వెంటనే వైద్యులను సంప్రదించాలి.. వారు పరీక్షలను సిఫారసు చేసి.. దానికి తగినట్లు వైద్యం అందిస్తారు.

## నాలుగే నాలుగు వారాలు టీకి దూరంగా ఉండి చూడండి శరీరంలో జరిగే మార్పులు ఊహించలేరు



వీటికి దూరంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు హాయిగా నిద్రపోవచ్చని, అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారు ఎక్కువగా నిద్రపోయినట్లు, అలాగే తొందరగా పడుకున్నట్లు పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. అంతేకాదు.. మనదేశంలో దాదాపు ప్రతి ఒక్కరూ చాయ్ ప్రియులే అని చెప్పాలి. ఎందుకంటే..దాదాపు అందరూ పొద్దున నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు టీ లాగించేస్తూనే ఉంటారు. ఉదయం నిద్రలేవగానే కప్పు కాఫీ, లేదా టీ కడుపులో పడకపోతే, బండికి ముందుకు సాగని పరిస్థితి చాలా మందికి ఉంటుంది. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి.. బద్ధకాన్ని వదిలించుకోవడానికి చాలా మంది టీ తాగుతుంటారు. తలనొప్పిని తగ్గించుకోవడానికి కూడా చాలా మంది చాయ్ తాగుతుంటారు. ఏ ఇద్దరు స్నేహితులు కలిసినా కూడా ముందుగా కలిసేది టీ తోనే..అలాంటి టీ తో లాభాలు సరే.. నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక నెల రోజుల పాటు కాఫీ, టీలను పూర్తిగా తాగడం మానేయడం వల్ల మన శరీరంలో ఊహించని మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం నెలరోజులు టీ తాగకపోతే నిద్ర నాణ్యత పెరుగుతుంది. టీ, కాఫీ అలవాటు మానేసిన వారిలో ముఖ్యంగా ఒక నెల రోజుల పాటు టీ, కాఫీలను తాగడం మానేస్తే నిద్రలేమి సమస్య ఉన్నవారికి మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. . వీటికి దూరంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు హాయిగా నిద్రపోవచ్చని, అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారు ఎక్కువగా నిద్రపోయినట్లు, అలాగే తొందరగా పడుకున్నట్లు పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. అంతేకాదు.. ఒక నెల రోజుల పాటు కాఫీ, టీలను తాగకపోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని చెప్పారు. నెల పాటు టీ తీసుకోకపోవడం ద్వారా రక్తపోటు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, షుగర్ లెవల్స్ కూడా అదుపులో ఉంటాయని చెప్పారు. టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారిలో గతంకంటే చురుకుగా, హైడ్రేటెడ్‌గా ఉంటారు. టీ అధికంగా తీసుకోవడం వల్ల గ్యాస్, అజీర్ణం సమస్యలు వెంటాడుతున్నాయి. నెల పాటు టీ తాగకపోతే దంతాల పసుపు సమస్య ఉండదు

## రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది నిపుణులు ఏం చెబుతున్నారంటే



కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..! నిపుణులు ఏం చెబుతున్నారంటే. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా

**రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..! నిపుణులు ఏం చెబుతున్నారంటే..**

వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# నర్సింగ్ విద్యార్థునుచే ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం కార్యక్రమం



**ఒంగోలు,మే31.అక్షర టైమ్స్:** ఒంగోలు రిమ్స్ ప్రాంగణములో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం -2025 ను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు ఆదేశముల ప్రకారం, ప్రభుత్వ నర్సింగ్ విద్యార్థునులచే నిర్వహించడమైనది. ఈ సంవత్సరము థీమ్ ఏమి అనగా "అప్పీల్‌ను విప్పడం: పొగాకు మరియు నికోటిన్ ఉత్పత్తులపై పరిశ్రమ వ్యూహాలను బహిర్గతం చేయడం" అనే థీమ్‌తో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం నిర్వహించడమైనది. ఈ సందర్భముగా జిల్లా యన్.సి.డి నోడల్ అధికారి డాక్టర్ భగీరథి మాట్లాడుతూ ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం -2025 ను 15 రోజులపాటు ప్రచారాన్ని నిర్వహించవలసినదిగా కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మంగళగిరి గుంటూరు జిల్లా వారు తెలిపియున్నారు. ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం-2025 ను పాటించడానికి సూచించబడిన కార్యకలాపాల జాబితా పొగాకు వినియోగదారులకు ప్రోత్సాహక, నివారణ మరియు స్క్రీనింగ్ కార్యకలాపాలు, ముఖ్యంగా కౌమారదశలో ఉన్నవారు, ఫ్యాక్టరీ కార్మికులు వలస జనాభా పొగాకు రైతులు గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలు గర్భిణీ స్త్రీలు మరియు పాఠశాల పిల్లలు వంటి దుర్బల జనాభాలో సమాచార విద్య కార్యకలాపాలు, ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యకలాపాలు, దంతవైద్యులు, నర్సులు, పారా డెంటల్/వైద్య నిపుణులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఆరోగ్య కార్యకర్తల శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు, పాఠశాల ఆధారిత పొగాకు నియంత్రణ మరియు విరమణ చొరవలు, పొగాకు వ్యతిరేక సంతకం ప్రచారం, వాకథాన్ మారథాన్ రహగిరి సైకిల్ ర్యాలీ పబ్లిక్ లెక్చర్స్ వంటి పబ్లిక్ ఈవెంట్‌లు "పొగాకు రహిత తరం" కోసం ప్రజలకు మరియు రోగులకు ప్రతిజ్ఞ కార్యక్రమం, పొగాకు భారం గురించి అవగాహన కల్పించడం మరియు రోగులకు విరమణ సేవలను అందించడం కోసం ఆరోగ్య సంరక్షణ నిపుణుల ప్రతిజ్ఞ కార్యక్రమం, సోషల్ మీడియా, రేడియో టీవీ ప్రచారం, వార్తాపత్రిక వ్యాసం, టాక్ షోలు, వీధి నాటకాలు, ఫ్లాష్ మాబ్, ఆయుష్, వైద్య, నర్సింగ్ కళాశాలలు మరియు రాష్ట్ర పొగాకు సెల్ తో సహకారం, సెమినార్ వర్క్‌షాప్, పరిశోధన, వాటాదారుల సహకారం, దంత కళాశాల వంటి పొగాకు పరిశ్రమ జోక్యాన్ని అంతం చేసే దిశగా చొరవలు పై కార్యక్రములను అన్ని ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్య కేంద్రముల నందు నిర్వహించవలసినదిగా తెలియచేయుచున్నారు. ఈకార్యక్రములో డాక్టర్ సుధాకర్ ప్రభుత్వ వైద్య కళాశాల వైఎస్. ప్రిన్సిపాల్, డాక్టర్ అనిల్ ఫ్లోరోసిస్ వైద్య అధికారి, జిల్లా మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సిబ్బంది , యన్.సి.డి. మరియు ఆర్.బి.ఎస్.కె. సిబ్బంది పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

# రేషన్ పంపిణీ చేసే ఆటోలు అక్రమాలకు నిలయాలుగా మారాయి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి







దర్శి,మే31. అక్షర టైమ్స్: మండల కేంద్రమైన ముండ్లమూరులో శనివారం రేషన్ షాప్ వద్ద రేషన్ పంపిణీ చేసే పాత విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టిన సందర్భంగా దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రేషన్ షాపును ప్రారంభించినారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చే బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయడంలో విఫలమైందన్నారు. ఆటోలు పెట్టి ఇళ్ల వద్ద సరఫరా చేస్తున్నామని చెబుతూ ఇళ్లల్లో జనాలు లేనప్పుడు తిరిగి, సరఫరా చేసిన పరిస్థితి వైసిపి వారిది అన్నారు. అదే రేషన్ షాప్ వద్ద సరుకులు పంపిణీ చేస్తే తమకు కుదిరిన సమయంలో సరుకులు తెచ్చుకునే అవకాశం ఉంటుంది. వాహనంలో వస్తే పేదలు పనులకు వెళితే అది ఎలా సాధ్యమవుతుందన్నారు. అంతేగాక ప్రభుత్వానికి కూడా భారం అన్నారు. ఈ రేషన్ పంపిణీ చేసే ఆటోలు అక్రమాలకు నిలయాలుగా మారాయి అన్నారు. అందుకే తిరిగి పాత పద్ధతిని ప్రవేశపెట్టి ప్రతి రేషన్ కార్డు హెూల్డర్ కు సరుకులను రేషన్ షాప్ వద్ద పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇలా ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచనతో ముందుకు వెళుతుందన్నారు. మన కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతుందన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎంతో ఆలోచించి ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారునికి ఉపయోగం జరిగే విధంగా తిరిగి పాత పద్ధతిని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. దీనిపై అధికారులతో సమీక్షలు నిర్వహించి నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మంచి చేయడమే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు. మన ఏడాది పాలనలో దర్శి నియోజకవర్గంలో కూడా కక్షలు కార్పన్యాలకు దూరంగా, అభివృద్ధి వైపు పరుగులు పెట్టడం చూస్తున్నామన్నారు. మనది అభివృద్ధి ప్రభుత్వం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. నిన్న జరిగిన కడప మహానాడులో కూడా మన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు మన అధినేతలు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నామని, మన ప్రజా ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమం లో ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ ఎంపీపీ లు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి లు, క్లస్టర్స్, యూనిట్ ఇంచార్జి లు, బూత్ ఇంచార్జి లు, నియోజకవర్గం లోని వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నది: మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి




**ఒంగోలు,మే31.అక్షర టైమ్స్:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తమ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. పేదల సేవలో ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా శనివారం కొండపి నియోజకవర్గం, మర్రిపూడి మండలం, చిలంకూరు గ్రామంలో మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి, లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వృద్దులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థికంగా సంక్షోభంలోనికి నెట్టినా సమర్థవంతమైన నాయకత్వంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఎన్డిఏ కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు మంత్రి అన్నారు. హామీల్లో భాగంగా పించన్ ను పెంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే అందచేయడం జరుగుచున్నదన్నారు. ఒకటవ తేదీ ప్రభుత్వ సెలవు వస్తే ముందు రోజే పించన్ అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీపం పథకం కింద ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. అలాగే త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ క్రింద కేంద్ర ప్రభుత్వ%శీ% ఇచ్చే మొత్తంతో కలిపి 20 వేల రూపాయలు, కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్.సి, బిసి లబ్దిదారులకు మూడు లక్షల రూపాయలు, ఎస్.టి లబ్దిదారులకు మూడు లక్షల 25 వేలు, ఓసి లకు రెండు లక్షల 50 వేలు ఇంటి నిర్మాణానికి ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ నెలకు 4 వేలు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. దివ్యాంగులకు 6 వేల నుండి 15 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 10 వేలు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,718 కోట్ల రూపాయలు పెన్షన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని మంత్రి తెలిపారు. ప్రకాశం జిల్లాలో 124 కోట్ల రూపాయలు, కొండపి నియోజక వర్గంలో 18 కోట్ల 19 లక్షల 88 వేల రూపాయలు, మర్రిపూడి మండలంలో 2 కోట్ల 38 లక్షల 71 వేలు, చిలంకూరు గ్రామంలో 10 లక్షల 6 వేల 500 రూపాయలు పెన్షన్ రూపంలో ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. నియోజక వర్గంలో రోడ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రోడ్డు మరమ్మతులు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. పొగాకు రైతులకు ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఎంపీడీవో జగదీశ్వర రావు, తహశీల్దార్ జ్వాలా నరసింహారావు , ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: ఆర్డీవో మహేష్



**ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:** జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ధర్మవరం డివిజన్ పరిధిలో గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో "యోగాంధ్ర - 2025" కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న "యోగాంధ్ర - 2025" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ధర్మవరం డివిజన్ పరిధిలో గల అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అలాగే జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జూన్ 10 వ తేదీన ధర్మవరంలో నిర్వహించు "యోగాంధ్ర - 2025" నందు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, పాల్గొనుదురని తెలిపారు.ఆ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ గురించి పలు శాఖలకు సంబంధించిన అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. అలాగే యోగా అనేది మన జీవితంలో ప్రతి రోజూ ఒక భాగంగా చేసుకుంటే అందరూ ఆరోగ్యంగా జీవించడానికి దోహదపడుతుందని తెలిపారు. అందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి యోగా ప్రతి రోజు సాధన చేయాలని తెలిపారు. ఈ సమావేశమునకు ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్ , డి ఎల్ పి శివకుమారి, మునిసిపల్ మేనేజర్, ధర్మవరం డివిజన్ లోని ఎంపీడీవోలు, ఎం ఈ ఓ లు, సిడిపిఓ లు, డ్వామా, డిఆర్డిఏ తదితర శాఖలకు సంబధించిన అధికారులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర 2025 మాసోత్సవాల లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి: ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి




**ఒంగోలు,మే31.అక్షర టైమ్స్:** యోగాంధ్ర -2025 మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఒంగోలులోని జడ్పి సమావేశ మందిరంలో ఆయన యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా తన పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకుని యోగాంధ్ర -2025 మాసోత్సవాల్లో భాగస్వాములు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, బిసి కార్పోరేషన్ ఈడి వెంకటేశ్వర రావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

ఏడాది పాలనలో క్రమం తప్పకుండా పెన్షన్ల పంపిణీ కూటమి ప్రభుత్వానికే సాధ్యం






**తాళ్లూరు,మే31.అక్షర టైమ్స్:** తాళ్లూరు మండలం,శివరామపురం గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి అవ్వ, ప్రతి తాత మోములో చిరునవ్వు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చూడాలన్నదే సంకల్పంతో క్రమం తప్పకుండా పెన్షన్లను పంపిణీ చేస్తున్నారు. గత ఐదేళ్లు ఆంధ్ర రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టివేశారు, సంక్షోభం నుండి ఇప్పుడిప్పుడే పాలనను గాడిలో పెడుతూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం,భరోసా పెన్షన్ మొత్తాన్ని క్రమం తప్పకుండా అందజేస్తూ, అభివృద్ధి - సంక్షేమ పాలనను ముందుకు తీసుకు వెళుతున్నాం. 2047 మిషనరీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించడమే లక్ష్యంగా పాలన సాగుతుంది. నిన్న కడపలో జరిగిన మహానాడులో అందుకు సంబంధించిన దిశానిర్దేశం చేసుకోవడం జరిగింది. ఈ ఏడాది జూన్ నుండి తల్లికి వందనం పథకాన్ని కూడా ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. కుటుంబంలోని ప్రతి చదువుకునే బిడ్డకు తల్లికి వందనం ద్వారా 15000 ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇక ఆగస్టు నుండి ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా చేపట్టడం జరుగుతుందని డాక్టర్ లక్ష్మి వివరించారు. ఇలా అభివృద్ధి సంక్షేమంతో మన కూటమి పాలన ఏడాదిలో ప్రజా మన్ననలు పొందిందని తెలియజేస్తున్నాం. ఇదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో కూడా అభివృద్ధి వైపు పరుగులు తీద్దామని ఆమె తెలిపారు. మన కూటమి ప్రభుత్వం చేపట్టే అభివృద్ధికి సహకరించాలని దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకుందామని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి మరియు శివరామపురం గ్రామ టిడిపి నాయకులు,టిడిపి సీనియర్ నాయకులు,నియోజకవర్గం లోని వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ 82 వ జయంతి వేడుకలు





**కనిగిరి,మే31.అక్షర టైమ్స్:** సినీ లోకాన్ని ఒక ఉర్రూతలూగించిన బుర్రిపాలెం బుల్లోడు పద్మశ్రీ, పద్మభూషణ్ ప్రతిష్టాత్మకమైన బిరుదులు పొందిన సూపర్ స్టార్ డాక్టర్ కృష్ణ 82 వ జయంతి ని కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. కృష్ణ వీరాభిమానిగా గత 35 సంవత్సరంల నుండి కృష్ణ వీరాభిమానులుగా పలు కార్యక్రమాలు చేపడుతూ శనివారం తమ కార్యాలయంలో సూపర్ స్టార్ కృష్ణ 82 జయంతిని తెలుగు ప్రజల మధ్య ఘనంగా జరిపారు. 35 సంవత్సరాలుగా కృష్ణ నటించిన ప్రతి సినిమా మొదటి షోకే హాజరై సినిమా తిలకించి సినిమా థియేటర్ దగ్గర కృష్ణ వాల్ పోస్టర్ కి దండలు వేసి ఎంతో ఘనంగా వేడుకలు నిర్వహిస్తూ, కనిగిరి నగర పంచాయతీ ప్రాంతంలో ప్రతి సంవత్సరం కృష్ణ జయంతిని జరుపుతూ ప్రముఖ జూనియర్ సూపర్ స్టార్ గా పిలువ బడుతూ మంచి గుర్తింపు తెచ్చుకుని శనివారం కృష్ణ సినీ జీవితం గురించి అభిమానులు జ్ఞాపకం చేసుకున్నారు. ఆయన నటించిన సినిమాలు ఒక మైలురాయిగా ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆయనను మననం చేసుకొని కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మస్తాన్రావు కారం శెట్టి బ్రహ్మయ్య, భాషా, వెంకటయ్య, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# క్రొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి,మే31.అక్షర టైమ్స్:** పేదలకు పెన్షన్స్ ద్వారా వారి కుటుంభానికి ఆర్థిక భరోసా కల్పిస్తుంది, కనుక ప్రభుత్వం క్రొత్త పెంక్షన్స్ మంజూరు చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని బొగ్గుల కాలనీలో అధికారులతో కలిసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ మంజూరు చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి సంవత్సరం పూర్తి కావస్తున్నప్పటికీ ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని, అర్హత కలిగి, కొత్త పెన్షన్ల మంజూరు కొరకు చాలామంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వం చొరవ చూపి కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేసినట్లయితే వారి కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడినట్లుగా ఉంటుందని ఆయన అన్నారు. అలాగే డిశంబర్ 2023 తర్వాత 60 ఏళ్లు పూర్తి అయ్యి పెన్షన్ పొందుతూ భర్త చనిపోతే వితంతు పెన్షన్ క్రింద భార్యకు పెన్షన్ మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినది. కానీ కొంత సమయంలో మాత్రమే పెన్షన్ ఇస్తామనడం సబబు కాదని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరికి వితంతు పెన్షన్ మంజూరు చేసే విధంగా ఉత్తర్వులు





మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఇంతవరకు ఒక్క పెన్షన్ కూడా మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కొత్త పెన్షన్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని చైర్మన్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం దయాలసిస్ పెన్షన్స్ తీసుకొనే వారికి నిలుపుదల చేసి అర్హతపై విచారణ చేస్తున్నారని, అలా వెంటనే విచారణ పూర్తి చేసి పెన్షన్ రద్దు చేస్తే చాలా శుభ పరిణామం, కానీ పేరుతో చాలా పెన్షన్లు ఆపి వాటిపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కావున ప్రభుత్వం పెన్షన్స్ విషయంలో స్పష్టంగా చర్యలు తీసుకొని తక్షణమే పెన్షన్స్ దారులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, పెన్షన్స్ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.



# 650-2, సర్వే నెంబర్ లో 76 దొంగ పట్టాలను రద్దు చేస్తాం: డిప్యూటీ తహశీల్దార్ సురేష్ బాబు

అన్యాక్రాంతం చేసిన వారిపై 420 కేసు నమోదు చేయాలి:

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

**ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:** ధర్మవరం పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏఐటియుసి, కార్మిక సంఘం, మరియు ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 11వ రోజు రిలే దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏ ఐ టియుసి, కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం పట్టణంలో 650-2, సర్వే నెంబర్ లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులు ఎవరైతే వున్నారో వారికీ చాలా అన్యాయం జరిగింది. అర్హులైన కార్మికులకు పట్టాలు ఇవ్వకుండా అనర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చి అర్హులైన కార్మికుల్ని రోడ్డున పడేశారు. గత 11 రోజులుగా తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు చేస్తున్నారు. గత మూడు



నెలలుగా ధర్మవరం పట్టణంలో 650-2,సర్వే నంబర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరడం జరిగింది. ర్యాలీలు, ధర్నాలు, అనేక ఉద్యమాలు చేసిన ఫలిత మే ఈ రోజు రెవెన్యూ అధికారులు స్పందించి కార్మికుల దగ్గరకు వచ్చి మీ న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని, 650-2 సర్వే నెంబర్ లో అనర్హులైన వారి పట్టాలను రద్దుచేసి ఎవరైతే నిజమైన కార్మికులు ఉన్నారో వారికి వెంటనే పట్టాలు మంజూరు



చేస్తామని డిప్యూటీ తహశీల్దార్ సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, ఆదినారాయణ, తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య, మసూద్, సురేంద్ర,నాగేంద్ర, చిన్న, జనార్దన్, వేణుగోపాల్, షెక్షావలి, గౌస్ లాజం, ఓబులేసు, మహిళా సమైక్య నాయకులు లలితమ్మ, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ నియోజకవర్గ 4 వ మహాసభ ర్యాలీ













కనిగిరి లో సిపిఐ భారీ ప్రదర్శన

వెలుగొండ ప్రాజెక్టుకు 4వేల కోట్లు నిధులు కేటాయించాలి

పేదలకు పట్టణంలో 2, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి 5 లక్షలుఇవ్వాలి.

ప్రభుత్వ భూములు, భూమి లేని ప్రతి పేద కుటుంబానికి 3 ఎకరాలు పంచాలి

సిపిఐ డిమాండ్

**కనిగిరి, మే31.అక్షర టైమ్స్:** సిపిఐ పార్టీ నియోజక వర్గం 4వ మహాసభను శనివారం స్థానిక ఒంగోలు బస్టాండ్ లోని షాదిఖానా లో నిర్వహించడం జరిగింది. పులి వెంకటరెడ్డి పార్క్ వద్ద నుంచి వైయస్సార్ రోడ్, ఎమ్మెస్సార్ రోడ్ బొడ్డిచావిడి మీదుగా ఒంగోలు బస్టాండ్ లోని షాదీ ఖానా వరకు సిపిఐ పార్టీ జెండాలు చేతపట్టి నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం షాది ఖానా వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు ఎర్ర జెండాను ఎగరవేయడం జరిగింది. వజ్రాల సుబ్బారావు, గులాం హుస్సేన్, జయంపు పవిత్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యదర్శి యంఎల్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పక్షాన నిలిచి కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు దేశాన్ని అప్పుల పాలు చేశాయన్నారు. అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థలకు నేటి పాలకులు దేశాన్ని తాకట్టు పెట్టారన్నారు. రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ పేరుతో కనిగిరి ప్రాంతంలో 4 ఎకరాల భూమిని అంబానీ సంస్థలకు ప్రభుత్వం కట్టపెట్టిందన్నారు. పేదలకు పట్టణంలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు పేదలకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూములను భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 3 ఎకరాలు చొప్పున భూమిని పంచాలని సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పేదలను మోసం చేసిందని ఆయన అన్నారు. 2వ తేదీన పేదలకు ఇళ్ల స్థలాలు కల్పించాలని ఆర్డీవో ఆఫీస్ వద్ద చేసే ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పోలవరం, అమరావతి అంటూ కాలం వెళ్ళబుచ్చుతున్నారు. కానీ పనులు పూర్తి చేయడం లేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి చూపుతామని మాటలకే పరిమితం చేశారే తప్ప ప్రాజెక్ట్ పూర్తి చేయలేదని అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయితే వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లా వాసులకు త్రాగు, సాగునీరు పుష్కలంగా అందుతాయి అన్నారు. ఆనాడు కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితంగా వెలుగొండ ప్రాజెక్ట్ మొదలుపెట్టడం జరిగిందని నేటికీ కూడా వెలుగొండ ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కమ్యూనిస్టు పార్టీ పోరాడుతూనే ఉందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మాత్రం వెలిగొండ ప్రాజెక్టుని పూర్తిచేసే ప్రక్రియను కొనసాగించడం లేదన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ కి 4 వేల కోట్లు నిధులు వెంటనే కేటాయించి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలని మోసం చేస్తున్నాయని పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి వారిని అణగదొక్కే ప్రయత్నాలు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. పేదలకు అవసరమైన ఇళ్ల స్థలాలు ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలకు కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో అలాగే కార్మిక శ్రామిక వర్గాల తరపున అనేక పోరాటాలు చేయడంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలుగా పోరాడుతుందన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక సంఘాల తరుపున అనేక ఉద్యమాల్లో పాల్గొని వారికి న్యాయం చేకూరే విధంగా సిపిఐ పార్టీ కృషి చేసిందన్నారు. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మిక, శ్రామిక, కర్షక వర్గాలకు అండగా సిపిఐ పార్టీ పోరాడుతుందన్నారు. ట్రిబుల్ ఐటీ, నిమ్జ్ వంటి వాటిని కనిగిరి ప్రాంతంలో స్థాపించడం వల్ల నిరుద్యోగులకు, విద్యార్థులకు అనేక అవకాశాలు చేకూరుతాయని అన్నారు. సిపిఐ పార్టీ తరుపున విద్యార్థి, యువజన సంఘాలు, రైతు, మహిళా, ట్రేడ్ యూనియన్ సంఘాలు పేదల పక్షాన పోరాడుతున్నాయన్నారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ 100 సంవత్సరాల సిపిఐ పార్టీ చరిత్రలో పేదల పక్షాన అనేక ఉద్యమాలు చేసిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ సిపిఐ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు నిరుపేదలకు ఇవ్వాలని జూన్ 2న స్థానిక ఆర్డీవో ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రజా సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు బారీగా అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కుప్పు స్వామి శెట్టి యార్ కు పద్మభూషణ అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేసిన ధర్మవరం పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం



**ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:** తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో గల నల్లి సిల్క్ హౌస్ ప్రముఖ వ్యాపారి కుప్పు స్వామి శెట్టి యార్ ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మభూషణ్ అవార్డు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని పట్టు చీరల తయారీ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజ రవి, కార్యదర్శి నీలూరి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులు హేమంత్ కుమార్, నవీన్ లు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గిర్రాజు రవి మాట్లాడుతూ 85 సంవత్సరాల వయసు గల కుప్పు స్వామి శెట్టి యార్ తనదైన శైలిలో బట్టల వ్యాపారం చేసుకుంటూ మంచి గుర్తింపు పొందడం జరిగిందన్నారు. మంచి సౌమ్యుడు, ఓపిక గలవారు, అజాతశత్రువు గా ఉండే వీరికి కేంద్రం గుర్తించి పద్మభూషణ అవార్డు ఇవ్వడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. అంతే కాకుండా చెన్నైలో నల్లి సిల్క్స్ ను 1928 నుండి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. తదుపరి వారికి సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జూన్ మొదటి వారంలో చెన్నైలో నిర్వహించబడే సన్మాన సభకు సంఘం తరపున వెళుతున్నామని, అక్కడ కుప్పు స్వామి శెట్టి యార్ ను ధర్మవరం తరపున ఘనంగా సత్కరించడం జరుగుతుందని తెలిపారు.

## భర్త, అత్తింటి వేధింపులు తాళలేక వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య



**ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:** భర్త, అత్తమామల వేధింపులు తాళ లేక పట్టణంలోని శాంతినగర్ లో భాగ్య (33) పుట్టినిల్లు ఇంట్లోనే చీరతో ఉరివేసుకొని మృతి చెందిందని టూటౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మృతురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత 13 సంవత్సరాల క్రితం అంగరంగ వైభవంగా కట్నంతో సహా నగలు కూడా ఇచ్చి ఘనంగా వివాహం జరిపించడం జరిగిందన్నారు. వివాహం అయినప్పటి నుండి మరింత కట్నం వేధింపులు అధికం కావడంతో తరచూ తల్లిదండ్రులతో బాధపడేదని వారు తెలిపారు. తదుపరి తల్లిదండ్రులు పెద్దలతో పంచాయితీ పెట్టించి ఒప్పించి తిరిగి కాపురానికి పంపడం జరిగింది అన్నారు. కానీ భర్త, అత్తమామల వేధింపులు తిరిగి ప్రారంభం కావడంతో ఆ బాధలు తాళలేక గత 20 రోజుల కిందట తన పుట్టినిల్లు అయిన ధర్మవరంలోని శాంతినగర్ కు చేరుకుంది అని తెలిపారు. తిరిగి భాగ్య తన బాధను తల్లిదండ్రులతో చెప్పుకుంది. నా జీవితం ఇంతే,, నాకు న్యాయం జరగదు అని మనోవేదనతో, ఆవేశంలో పుట్టినింట్లోనే చీరతో ఉరి వేసుకుని మృతి చెందిందని తెలిపారు. భర్త వేంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు లెక్చరర్ గా పనిచేస్తున్నాడని తెలిపారు. మృతురాలికి ఇద్దరు మగ పిల్లలు కలరని తెలిపారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని సిఐ తెలిపారు.

## పల్లకి సేవలో ఊరేగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



**ధర్మవరం,మే31.అక్షర టైమ్స్:** పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను అర్చకులు సుదర్శన చార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని, స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తదుపరి వివిధ పూలమాలలతో, తులసి మాలలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమానికి దాదాపు 300 మంది భక్తాదులు పాల్గొన్నారు. తదుపరి సాయంత్రం శ్రీ భూ సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయ ఆవరణములో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ శంకర సంజీవులు, మేటికల కుళ్లాయప్ప, దత్త శివ, రంగా శ్రీనివాసులు, రామాంజనేయులు, శాఖ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాన్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన ప్రైవేట్ పాఠశాల సంఘం



ధర్మవరం,మే31.అక్షర టైమ్స్: పట్టణంలోని శాంతినగర్ లో గల సెయింట్ మేరీస్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ జాన్ రెడ్డి శనివారం కారు ప్రమాదంలో అనుకోకుండా మృతి చెందారు. ఈ మృతి పట్ల ప్రైవేట్ పాఠశాలల సంఘం గౌరవాధ్యక్షులు చాంద్ బాషా, అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి నరేంద్ర తోపాటు పట్టణ ప్రైవేట్ పాఠశాల కరెస్పాండెంట్లు సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జాన్ రెడ్డి కారు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రైవేట్ పాఠశాల సంఘాన్ని ఏర్పాటు చేయడంలో వారు కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. అంతే కాకుండా వీరి ఆధ్వర్యంలో ప్రైవేట్ అసోసియేషన్ సంఘం అభివృద్ధి కూడా జరిగిందని తెలిపారు. జాన్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ప్రైవేట్ పాఠశాలల వారు ప్రత్యేకంగా ప్రార్థించారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు





**ఒంగోలు,మే31.అక్షర టైమ్స్:** కొండపి నియోజకవర్గం, జరుగుమల్లి లో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులు ఆదిమూలపు సురేష్, పిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మెన్ మాదాసి వెంకయ్య పాల్గొన్నారు.

## జూన్ 4 న వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ






**ఒంగోలు,మే31.అక్షర టైమ్స్:** ప్రకాశం జిల్లా, జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు దర్శి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నియోజకవర్గ ఇంచార్జీ లతో సమావేశం నిర్వహించి, జూన్ 4 వ తేది న జరుగు వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించడం జరుగుతుందని విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి , మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ , మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం ఇంచార్జీ అన్నా రాంబాబు, ఒంగోలు ఇంచార్జి చుండూరు రవి , కనిగిరి ఇంఛార్జి దద్దాల నారాయణ పాల్గొన్నారు.

## సహ ఉద్యోగికి సమాచారశాఖ ఘన వీడ్కోలు !





**ఒంగోలు,మే31.అక్షర టైమ్స్:** సమాచార శాఖలో సుమారు 38 ఏళ్లపాటు టైపిస్టుగా విధులు నిర్వహించి శనివారం ఉద్యోగ విరమణ చేసిన ఓ.ఇందిరా కుమారికి సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు ఘన వీడ్కోలు పలికారు. మార్కాపురం డివిజన్ కార్యాలయంతో పాటు ఒంగోలులోని జిల్లా కార్యాలయంలో ఆమె విధులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని జిల్లా కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి ఆమెతో కలిసి పనిచేసిన అనుభవాలను ఉద్యోగులు, సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.పి.ఆర్.ఓ. వేణుగోపాల్, డి.పి.ఆర్.ఓ. రమేష్, డివిజనల్ పి.ఆర్.ఓ. దుర్గాప్రసాద్, రిటైర్డ్ డి.ఈ.ఐ.ఈ. రమణమూర్తి, రిటైర్డ్ డి.పి.ఆర్.ఓ. నారాయణ, కార్యాలయ సబ్బంది పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



**కనిగిరి,మే31.అక్షర టైమ్స్:** హామీలు నెరవేర్చకుండా ఏడాదిగా సీఎం నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాన్ని ప్రజలకి గుర్తు చేస్తూ జూన్ 4న వెన్నుపోటు దినం నిర్వహించనున్న సందర్భంగా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమం పోస్టర్‌ను ఒంగోలు పార్టీ కార్యాలయంలో వైసీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యే మార్కాపురం ఇంచార్జి అన్నా రాంబాబు, ఒంగోలు ఇంచార్జి చుండూరి రవి పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది.

## మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి,మే31.అక్షర టైమ్స్:** వర్షాకాలం ప్రారంభానికి ముందే గ్రామాల్లో రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలని శనివారం ఒంగోలులో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి కోరారు. కనిగిరి నియోజక వర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జడ్పీ హైస్కూల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్లను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి




**కనిగిరి,మే 31.అక్షర టైమ్స్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పెంక్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. శనివారం కనిగిరి మండలం చీర్లదిన్నె గ్రామంలో పెన్షన్లను ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్లు పెంచి ఇవ్వడంతో అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు సచివాలయ ఉద్యోగులు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**పల్నాడు,మే31.అక్షర టైమ్స్:** వినుకొండ పట్టణంలోని కట్ట కింద బజార్లో శనివారం నిర్వహించిన ఇంటింటి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. లేవలేక మంచం పట్టి ఉన్న వృద్ధులకు మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు స్వయంగా ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ రూ. 4 వేలు పెంచిన పెన్షన్లను ఉదయం 6 గంటల నుండి సిబ్బంది సకాలంలో అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడిసిసి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెడబలిమి వారి పెళ్లిసందడిలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల





**పామూరు,మే31. అక్షర టైమ్స్:** పామూరు మండలం, మోట్రావులపాడు గ్రామం లో మెడబలిమి ముసలయ్య (టీచర్),నాగార్జునమ్మ ల కుమార్తే సరోజిని పెళ్లిసందడి లో వైఎస్ఆర్సిపి కనిగిరి ఇన్చార్జి పెద్దల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గంగసాని హుస్సేన్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, మడతల కస్తూరి రెడ్డి, మెడబలిమి గురవయ్య, మెడబలిమి బ్రహ్మయ్య, కర్లపూడి తిరుపాలు,కర్లపూడి లింగయ్య, కర్లపూడి నారాయణ, మెడబలిమి వెంకట కొండయ్య, మెడబలిమి వెంకటేశ్వర్లు, శ్రీరామ శ్రీనివాసులు, ఎలిక అచ్చయ్య, మూలే రాజశేఖర్ రెడ్డి, మన్నెం మాధవ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్



**కనిగిరి,మే 31.అక్షర టైమ్స్:** కనిగిరి ప్రాంతంలో దొంగతనాలు జరుగుతుండడం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పోలీసు ప్రజలకు కొన్ని సూచనలు చేశారు. అవసరం లేని బంగారాన్ని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఇంటికి ధృడమైన తాళాలు, గ్రిల్స్ వాడాలి, ఇంటి ముందు, గేటు దగ్గర సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు అమర్చుకోవాలి అని అన్నారు. ఎవరైనా కొత్త వారు ఇంటికి వస్తే వారిని పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతే ఇంట్లోకి అనుమతించాలి అని అన్నారు. పరిచయం లేని వ్యక్తులు అనుమాస్పదంగా సంచరిస్తే వెంటనే 100/112 నంబరుకు సమాచారం ఇవ్వాలి అని అన్నారు. వేడుకలు లేదా షాపింగ్ కోసం వెళ్తున్నప్పుడు ఎక్కువ మొత్తంలో బంగారం ధరించడం నివారించాలన్నారు. ఎక్కువ మొత్తంలో బంగారం బస్సుల్లో మరియు ఇతర వాహనాలు ప్రయాణం చేసేటప్పుడు మీరు పెట్టిన బంగారు బ్యాగ్ ను తరచుగా గమనించవలెను అని అన్నారు. బంగారం మెరుగు పెడతామని ఇళ్ల వద్దకు వచ్చే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండవలెను. అలాంటి వారిని నమ్మకపోవడం మంచిది అని వారు తెలిపారు.

## సూపర్వైజర్ హేమలతకు పదవీ విరమణ శుభాకాంక్షలు



**దర్శి,మే31.అక్షర టైమ్స్:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్, దర్శి-1 గ్రేడ్ సూపర్వైజర్ గా పని చేయుచున్న ఎడ్లపల్లి హేమలత పదవీ విరమణ జరిగినది. ఈ పదవీ విరమణ కార్యక్రమం చాలా ఘనంగా అన్ని సెక్టార్ సూపర్వైజర్స్ మరియు అంగన్వాడీ కార్యకర్తలు, ఆఫీస్ స్టాఫ్ మధ్య ఘనంగా జరిగినది. సూపర్వైజర్ గ్రేడ్-1 హేమలత మాట్లాడుతూ 36 సంవత్సరాలు తన సర్వీసును పూర్తిచేసుకుని ఈరోజు పదవీ విరమణ చేయడం జరిగినదన్నారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం: ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం





**కనిగిరి,మే31.అక్షర టైమ్స్:** యోగాను ఉద్యోగులు క్రమం తప్పకుండా సాధనచేస్తే శారీరక, మానసిక, భావోద్వేగ శ్రేయస్సును సాధించడానికి దోహద పడుతుందని కనిగిరి ఆర్ టి సి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం అన్నారు. స్థానిక ఆర్ టి సి డిపోలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రజా రవాణా శాఖ ఉద్యోగులకు డిపో మేనేజర్ ఆధ్వర్యంలో యోగా గురువులు స్వర్ణ రమణయ్య యోగాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునని ఉద్యోగులు యోగాను క్రమం తప్పకుండా సాధనచేయడం వల్ల హృదయ సంబంధ ఫిట్ నెస్ పెరగడం,వత్తిడిని నియత్రించుకోవడం,షుగర్ రక్తపోటు సాధారణీకరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయన్నారు. యోగా అనేది మానసిక ఒత్తిడిని తగ్గించడానికి మరియు ప్రశాంతతను సాధించడానికి ఒక మార్గమని, ఇది శ్వాస, ధ్యానం, మరియు సున్నితమైన కదలికల ద్వారా మనస్సును శాంతపరచడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుందని ప్రముఖ యోగా గురువులు ప్రభుత్వ ఉపాధ్యాయులు స్వర్ణ రమణయ్య యోగా ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా రవాణా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన గురువుల సేవలు మరువలేము: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**కురిచేడు,మే31.అక్షర టైమ్స్:** కురిచేడు మండలం, తూర్పు వీరాయపాలెంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోషల్ స్టడీస్ మాస్టర్ గా సేవలందిస్తున్న పచ్చ పూర్ణచంద్రరావు శనివారం పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా జరిగిన వీడ్కోలు సభలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పూర్ణచంద్రరావు సేవలను డాక్టర్ లక్ష్మీ కొనియాడారు. దాదాపు 40 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ, ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించిన ఆయన సేవలు ప్రశంసనీయమన్నారు. పదవీ విరమణ తర్వాత మన కూటమి ప్రజా ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేస్తున్న కృషికి ఉద్యోగ విరమణ పొందిన పూర్ణచంద్ర రావు లాంటివారు ముందుండి పనిచేయాలని, అప్పుడే సమాజంలో మంచి జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. తన సొంత గ్రామంలో ఆ గ్రామ అభివృద్ధికి ఉపాధ్యాయులుగా ఎందరో విద్యార్థుల మనసు గెలిచిన మాస్టర్ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు దంపతులను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శాలువాతో సత్కరించి సన్మానించారు.

# ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను, సూచనలను అధికారులు పరిగణనలోకి తీసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ





















**ఒంగోలు,మే31.అక్షర టైమ్స్:-**(బ్యూరో, షేక్. కరిముల్లా) ప్రజల సంక్షేమము, జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ పిలుపునిచ్చారు. శనివారం ఆమె అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక దక్షిణ బైపాస్ రోడ్ సెంటర్ లోని నౌ సమావేశ మందిరంలో జరిగింది. గ్రామీణ నీటి సరఫరా, డ్వామా, డిఆర్డిఏ, విద్య వ్యవసాయ, ఉద్యానవన శాఖల ద్వారా అందుతున్న సేవలపై ఈ సమావేశంలో చర్చించారు. సమావేశంలో చట్టసభ సభ్యులు, జడ్పిటిసి లు, ఎంపీపీ లు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టరు ఆర్ గోపాలకృష్ణ. జడ్పీ సీఈవో చిరంజీవి, బాపట్ల, నెల్లూరు జిల్లాల డిఆర్ఓ లు గంగాధర్ గౌడ్, ఉదయ భాస్కర్ పాల్గొన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, శాసన సభ్యులు. ఉగ్రనరసింహారెడ్డి, బి ఎన్ విజయ కుమార్ రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై ఆయా శాఖలకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ బాలశంకర రావు మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. సాగర్ నీటితో అన్ని నీటి చెరువులను నింపుతున్నట్లు చెప్పారు. తాగు నీటి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6 కోట్లు విడుదల చేసిందన్నారు. గుండ్లకమ్మ, రామతీర్థం, వెలిగండ్ల ప్రాజెక్ట్ ల నుంచి జలజీవన్ పథకం కింద చేపట్టిన పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఈ పనులను కేంద్ర నోడల్ అధికారులు కూడా గురు, శుక్ర వారాలలో జిల్లాలో పర్యటించి పరిశీలించినట్లు చెప్పారు. డ్వామా పిడి జోసఫ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరం లో ఇప్పటివరకు 54 లక్షల పనిదినాలు కల్పించామన్నారు. జిల్లాలో పశువులకు నీటి తొట్టెలు, గోకులం షెడ్డులు, ఫారం పాండ్స్ సోక్ పిట్స్ నిర్మాణాల పురోగతిని, పూడికతీత పనుల వివరాలను వివరించారు. 'పల్లె పండుగ కార్యక్రమం కింద చేపట్టిన పనులకు బిల్లులు వారం రోజులలో చెల్లిస్తామని చెప్పారు. డి ఆర్ డి ఏ పి డి నారాయణ మాట్లాడుతూ ఎస్ హెచ్ జి మహిళలకు ఈ ఆర్థిక సంవత్సరం లో రుణాల మంజూరు లక్ష్యాన్ని, జిల్లాలో 'లఖ్ పతి దీది" లుగా మహిళలను తీర్చి దిద్దేందుకు అమలు చేస్తున్న ప్రణాలళికను వివరించారు. డీఈవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్కూల్స్ ప్రారంభించగానే "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర" కిట్లు అందించేందుకు చర్యలు తీసుకున్నామని, 'మన బడి మన భవిష్యత్తు' కార్యక్రమం కింది పాఠశాలలలో అవసరమైన పనులు చేపడతామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ "అన్నదాత సుఖీ భవ" పథకం కింద లబ్దిదారుల ఖాతాలలో జూన్ 3వ వారంలో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందన్నారు. ఇటీవల వర్షాలకు పంటలు దెబ్బతిన్న ఉద్యాన రైతులకు ప్రభుత్వం తరపున నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ రక్షిత మంచి నీటి కోసం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు సక్రమంగా పని చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. అవసర మైతే వచ్చే రెండేళ్లలో 100 ఆర్వో ప్లాంట్లు వచ్చేలా తాను చూస్తానన్నారు. రక్షిత మంచి నీటిని సరఫరా చేసి పైపు లైన్ల మరమ్మతులు / కొత్త వాటికి ఎంపీ ల్యాడ్స్ నుంచి ఒక కోటి రూపాయలు ఇస్తానన్నారు. ఇప్పటికి సచివాలయాలకు తాను ఇచ్చిన 15 బ్యాంకర్లను స్వాధీనం చేసుకుని వినియోగించుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. రాష్ట్రము లో జలజీవన్ మిషన్ పనులను పూర్తి చేసే గడువును ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 2028 వరకు పెంచినందున ఈ పనులను వేగవంతం చేయాలని చెప్పారు. రైతుల వద్ద పొగాకు నిల్వలు భారీగా ఉన్నందున మార్కెట్ ద్వారా కొనుగోలు చేసిలా చూడాలని అధికారులకు సూచించాడు కొత్త జెడ్పి సమావేశ మందిరం నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్యకు తోడు సాగర్ నీటిని పంపిణీ చేసి పైపు లైన్లు దెబ్బతిన్నందున కొత్త పైపు లైన్లు వేయాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ లు అందేలా చూడాలన్నారు. హెచ్ఎం పాడు మండలంలో తక్కువ వర్షపాతం నమోదైనా కరువు మండలంగా ప్రకటించలేదని, కరువు మండలంగా ప్రకటించేందుకు పునఃపరిశీలన చేసే అంశం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అధికారులకు ఆయన చెప్పాడు. ఎమ్మెల్యే బి ఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో సిపిడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణ పై మరింత దృష్టి పెట్టాలని అధికారులకు చెప్పారు. రామతీర్థం, గుండ్లకమ్మ కాలువలు బాగు చేయించాలని సూచించారు. సదరం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. జూన్ నెలాఖరుకు పూర్తి చేయక పోతే నిజమైన లబ్దిదారులకు ప్రయోజనం ఉండదన్నారు. దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పదకంలో జాబ్ కార్డులు కలిగి, అడిగిన వారందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా పని కల్పించాలని అన్నారు. తన నియోజకవర్గంలో పంటలు నష్టపోయిన ఉద్యాన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ మాట్లాడుతూ తన నియోజకవర్గం లోని గురిజేపల్లిలో గుర్తు తెలియని వ్యక్తులు బొప్పాయి పంటను నష్ట పరిచారని, బాధిత రైతుకు పరిహారం అందేలా చూడాలని అధికారులను కోరారు. నియోజకవర్గ కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి నేరుగా బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను అడిగారు. వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాస ప్యాకేజీ జాబితాలో 320 మంది పేర్లు లేవని, పరిశీలించి వాటిని చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరాడు. ఉపాది హామీ పథకంలో అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని ఆయన చెప్పారు. పలువురు జడ్పిటిసి లు, ఎంపీపీ లు మాట్లాడుతూ స్కూల్స్ లో విద్యా హక్కు చట్టం పకడ్బందిగా అమలయ్యేలా చూడాలని కోరారు. చీమకుర్తి బాలికల హాస్టల్ లో భోజనం నాణ్యత పై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గ్రామాలలో ఫ్లోరైడ్ తాగు నీటి సమస్యను పరిష్కరించాలని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసిన పెండింగ్ బిల్లులు చెల్లించేలా చూడాలని, రామతీర్థం ప్రాజెక్ట్ కు వెళ్ళే దారిలో వున్న ముళ్ళ చెట్లను తొలగించాలని, స్మశానాల లోనూ ముళ్ళ చెట్లను తొలగించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మండలాలలో ఆధార్ కేంద్రాల సంఖ్యను పెంచాలని కోరారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను, సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా హక్కు చట్టం అమలు, అర్హతల పై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాస ప్యాకేజి జాబితాలో పేర్లు లేని వారి అర్హతను పరిశీలించేందుకు గ్రామసభలు పెట్టామన్నారు. అర్హులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రస్తుతం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని యోగా సాధన చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కరోనా కేసులు పెరుగుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు. సీఈవో మాట్లాడుతూ సవరించిన మార్గదర్శకాల మేరకు స్టాండింగ్ కమిటీ, మండల పరిషత్ ఆమోదించే పనుల అంచనాల విలువను రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు, జిల్లా పరిషత్ ఆమోదించే పనుల అంచనాల విలువను రూ. 10 లక్షల నుంచి 25 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. కొత్త జడ్పీసమావేశ మందిరం నిర్మాణానికి గతంలో రూపొందించిన రూ.20 కోట్ల అంచనాలను సవరించేందుకు, గత రెండు స్టాండింగ్ కమిటీలలో ఆమోదించిన 350 ప్రతిపాదనలకు కూడా ఈ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. ముందుగా పహల్గాం ఉగ్ర దాడిలో అమరులైన వారికి నివాళిగా రెండు నిమిషాల పాటు ఈ సమావేశంలో మౌనం పాటించారు.

# కవరింగ్‌తో మోదీ సూపర్ రిచ్ కలరింగ్!



పూర్వం ఓ చక్రవర్తి ఉండేవాడు. తన సామంత రాజ్యాల్లో పాలన ఎలా సాగుతుందో స్వయంగా చూడాలనుకున్నాడు. క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నట్టు చాటింపు వేయించాడు. దీంతో సామంత రాజులు ఏర్పాట్లు చేయడం ప్రారంభించారు. చక్రవర్తి వస్తున్నాడు అని తెలియగానే ఓ సామంత రాజుకు కలవరం మొదలైంది. తన పాలనలో దివాలా తీసిన రాజ్యాన్ని చూసి చక్రవర్తి ఏమంటాడోనని భయం పట్టుకున్నది. ఇంతలో రాజుగారు ఊళ్లోకి ఏమీ రావట్లేదని, పొలిమేరల్లోనుంచే ఊరిని చూసి వెళ్తున్నారని ఎవరో చెప్పారు. దీంతో సదరు సామంత రాజు.. ఊళ్లోని దరిద్రం కనిపించకుండా.. పొలిమేరల్లో తాత్కాలికంగా ఓ రెండు అద్దాల మేడలను, ఆ పక్కనే ఓ అందమైన మందిరాన్ని, విడిది ఏర్పాటుచేశాడు. పొలిమేరల్లో నుంచి వెళ్తున్న రాజుగారు.. సదరు భవనాలను చూసి 'అబ్బా.. ఎంత వైభోగంగా ఉంది ఈ ఊరు' అంటూ మురుస్తూ వెళ్లిపోయారు. 'కవరింగ్‌తో సూపర్ రిచ్ కలరింగ్' ఇచ్చిన సామంత రాజు ఊపిరి పీల్చుకున్నాడు. ఇప్పుడు ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే.. బీజేపీ పాలనలో ప్రస్తుతం దేశంలోని పరిస్థితులు కూడా ఆ సామంత రాజ్యాలలాగే తయారయ్యాయి. ఓ వైపు ధరలు కొండెక్కాయి. నిరుద్యోగం తాండవిస్తున్నది. భద్రత ప్రశ్నార్థకమైంది. మొత్తంగా ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య, పౌష్ఠికాహార, సమానత్వ, పౌర స్వేచ్ఛ తదితర 50కి పైగా సూచీల్లో భారత్ అట్టడుగున నిలిచింది. అయితే, ఇవేమీ పట్టని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్థిక పరిమాణంలో భారత్ రాకెట్ వేగంతో దూసుకుపోతున్నట్టు మాత్రం ప్రచారం చేసుకుంటున్నది. 'జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ అవతరించింది' అంటూ బీజేపీ పరివారం జబ్బలు చరుచుకొంటున్నది. మరికొద్ది రోజుల్లో జర్మనీని కూడా దాటేస్తామంటూ బీరాలు పోతున్నది. దేశంలోని ఒక్క శాతం మంది కుబేరులను చూపించి 'భారత్ సూపర్ రిచ్ కంట్రీ' అంటూ కలరింగ్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నది. భారత్ నిజంగానే సిరితో తులతూగుతున్నట్టయితే.. 80 కోట్ల మందికి ఉచిత బియ్యాన్ని మోదీ సర్కారు ఎందుకు సరఫరా చేస్తున్నట్టు? ఇది మిలియన్ డాలర్ ప్రశ్న. మనది 'సూపర్ రిచ్' మేడిపండు లింక్ ఇన్‌లో హార్దిక్ జోషి అనే ఆర్థిక నిపుణుడు ఇటీవల చేసిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. వాస్తవికతకు దగ్గరగా ఉండటమే ఆ పోస్ట్ వైరల్ కావడానికి ప్రధాన కారణం. 'భారత్‌లోని ఒక శాతం సంపన్నుల సంపదను ఆర్థికవ్యవస్థ నుంచి తొలగిస్తే, మన దేశం ఆఫ్రికన్ దేశాల సరసన చేరుతుంది' అంటూ ఆయన చేసిన పోస్ట్‌లో నిజం ఉన్నది. ఆర్థిక పరిమాణంలో ప్రపంచంలోనే భారత్ నాలుగో స్థానంలో ఉన్నది అంటున్నారు.. అయితే, అలాంటి ఈ దేశంలో సగానికి పైగా ప్రజలు మూడు పూటలా తిండి తినే పరిస్థితి ఎందుకు లేదు? ఆకలి సూచీలో భారత్ 105వ ర్యాంకుకు ఎందుకు దిగజారింది? అనేది హార్దిక్ వంటి మేధావులు అడుగుతున్న ప్రశ్న. ఒక విధంగా ఇది ఆలోచించాల్సిన విషయమే. ఒక దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) పెరగటం అంటే కేవలం 10 మంది ఆస్తులు పెరగటం కానే కాదు. ఆ దేశంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో గుణాత్మక మార్పు రావటం. అయితే, భారత్‌లో ఇది భిన్నంగా ఉన్నది. దేశ జనాభాలో ఒక్క శాతం ఉన్న సంపన్నుల దగ్గరే 40 శాతం సంపద పోగుపడిందని నివేదికల సారాంశం. కింద ఉన్న 50 శాతం మంది దగ్గర 3 శాతం మాత్రమే సంపద ఉన్నట్టు నిపుణులు చెప్తున్నారు. భారతీయుల తలసరి ఆదాయం రూ.2.12 లక్షలుగా చెప్తున్న ఆర్థిక నిపుణులు.. బీహార్ వంటి రాష్ట్రాల్లో ఒక్కో పౌరుడు ఏడాదికి సంపాదిస్తున్న ఆదాయం రూ.50 వేలు కూడా దాటడం లేదన్న విషయాన్ని మాత్రం పట్టించుకోవట్లేదు. అంబానీ కుటుంబం ఆస్తులు, వ్యాపారాల విలువ రూ. 25 లక్షల కోట్లకు పైగా ఉందని లెక్కగడుతున్న నివేదికలు.. దేశంలోని ప్రతీ పౌరుడి నెత్తిపై రూ.1.37 లక్షల అప్పు ఉన్నదన్న వాస్తవాన్ని విస్మరిస్తున్నాయి. ఇక్కడే దేశంలో నెలకొన్న ఆర్థిక అసమానతలకు బీజం పడుతున్నది. దేశంలో కొవిడ్ ప్రబలిన తర్వాత ప్రజల ఆదాయం తీవ్రంగా పడిపోయింది. ఇందుకు భిన్నంగా సంపన్నులు, కార్పొరేట్ల ఆదాయం ఊహకు అందనంతగా పెరిగిపోయింది. కొవిడ్ కాలంలో దేశంలోని బిలియనీర్ల సంపద విలువ రూ.23.14 లక్షల కోట్ల నుంచి రూ.53.16 లక్షల కోట్లకు పెరిగింది. అదే సమయంలో కోట్లాదిమంది భారతీయులు ఉపాధి కోల్పోయి పేదరికంలోకి జారుకున్నారు. కార్పొరేట్లకు ఎర్ర తివాచీ పరిచి ఆర్థికంగా ఎదిగేందుకు సాయపడుతున్న బీజేపీ సర్కారు.. పేద, మధ్యతరగతి విషయంలో సవతి తల్లి ప్రేమనే చూయిస్తున్నది. ఉదాహరణకు.. పేద, మధ్య తరగతి ప్రజల ముక్కుపిండి నయా పైసలతో సహా వసూలు చేసే బ్యాంకులు.. వేల కోట్ల రూపాయలు తీసుకొని విదేశాలకు పారిపోయిన కార్పొరేట్ల అప్పులను మాత్రం రైటాఫ్ చేస్తున్నాయి. ప్రధాని మోదీ పదేండ్ల పాలనలో బ్యాంకులు ఇప్పటివరకూ రూ. 16.35 లక్షల కోట్లను రైటాఫ్ చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్రమే ఒప్పుకున్నది. ఐక్య రాజ్య సమితి లెక్కల ప్రకారం.. కొవిడ్ ప్రబలిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా పేదరికంలోకి జారుకున్న వారిలో సగం మంది భారతీయులే ఉన్నారు. బీజేపీ పరివారం చెప్తున్నట్టు సూపర్ రిచ్ అవుతున్న భారతదేశంలో మరే దేశంలో లేనంతమంది పేదలు ఎందుకున్నారు? సంపదలోనే కాదు పేదల సంఖ్యలోనూ భారత్ సూపర్ రిచ్ ఎందుకవుతుందో ఆలోచించకపోతే బీజేపీ ప్రభుత్వం చూపిస్తున్న ఈ అంకెల గారడీనే నిజమైన అభివృద్ధి అని భ్రమలో పడే ప్రమాదం ఉన్నది. ఆర్థికాభివృద్ధికి, సామాజిక సంక్షేమానికి మధ్య అంతరాలను కొలిచే ఆర్థిక గణాంకాలను ప్రతి పౌరుడూ గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. దారితప్పి దౌడు తీస్తున్న ట్రబుల్ ఇంజిన్‌కు బ్రేకులు వేయాల్సిన అవసరమూ ఇప్పుడున్నది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ నిలిచిందని గర్వపడుతున్న ప్రతీ ఒక్కరూ.. తమ ఆర్థిక, సామాజిక స్థితిలో ఎంతమేర గుణాత్మక మార్పు జరిగిందో ఒకసారి బేరీజు వేసుకోవాలి. అప్పుడే భారత్ సూపర్ రిచ్ అనేది కవరింగో, కలరింగో తేలుతుంది. 'కరోడ్‌పతి ట్యాక్స్'తో మేలు ప్రపంచంలో వివిధ దేశాల్లో అంతకంతకూ పెరుగుతున్న ఆర్థిక అసమానతలను తగ్గించడానికి ఫ్రాన్స్‌కు చెందిన వరల్డ్ ఇనిక్వాలిటీ ల్యాబ్ ఆర్థికవేత్తలు నిరుడు పలు కీలక సూచనలు చేశారు. సంపన్నులపై 'కరోడ్‌పతి ట్యాక్స్' విధించాలని సిఫారసు చేశారు. సంపదపై పన్ను, వారసత్వ పన్ను పేరిట ఈ ట్యాక్స్ ఉండాలని సూచించారు. రూ.10 కోట్ల వరకూ సంపాదన ఉన్నవారికి ఒకవిధంగా, రూ.100 కోట్ల సంపాదన ఉన్నవారికి కొంచెం ఎక్కువగా, రూ.100 కోట్లకు పైగా సంపాదన ఉన్నవారికి మరింత ఎక్కువగా ట్యాక్స్ ఉండాలని ఓ పట్టికను విడుదల చేశారు. ఈ సూచనలను మన దేశానికి అన్వయిస్తే.. సంపన్నుల నుంచి సేకరించిన డబ్బుతో సగటు భారతీయుడికి విద్య, వైద్యం, పోషకాహారం అందించే వీలు కలుగుతుందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొండంత రాగం తీసి..భారత ఆర్థికాభివృద్ధి విషయంలో మోదీ ప్రభుత్వ వైఖరి 'కొండంత రాగం తీసి కూసంత పాట పాడిన' చందంగా తయారైనట్టు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ వివిధ సందర్భాల్లో చేసిన వ్యాఖ్యల వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. భారత్ ఆర్థికవ్యవస్థ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఉన్నదని 2015లో ప్రధాని మోదీ ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. దీన్ని 20 ట్రిలియన్లకు చేర్చడమే తన కలగా అప్పుడు చెప్పుకొచ్చారు. 2024 చివరి నాటికి భారత ఆర్థికవ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే తమ లక్ష్యమని 2024 ప్రారంభంలో మోదీ తెలిపారు. భారత ఆర్థికవ్యవస్థ 3.8 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా అవతరించినట్టు ఇటీవల ఓ కార్యక్రమంలో పేర్కొన్నారు. మోదీ వ్యాఖ్యలను విన్న పలువురు.. 8 ట్రిలియన్ల ఆర్థికవ్యవస్థ 3.8 ట్రిలియన్లుగా ఎలా మారిందంటూ ప్రశ్నిస్తున్నారు. మోదీ వైఖరి 'కొండంత రాగం..' అన్నట్టుగా ఉన్నదని వ్యంగ్యం గా కామెంట్లు పెడుతున్నారు.

# కలం కవాతుకూ౹తికేండ్లు!




దశాబ్దం కిందనే తెలంగాణ కొత్త చరిత్రను రాసుకున్నది. మునుపటి గాయాలను మాన్పుకొనే ప్రయత్నం చేస్తున్నది. గత చరిత్రలో%ా% గాయాలను మాన్పే చికిత్సలో జర్నలిస్టులు భాగస్వాములే. ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీలో తెలంగాణ పేరు ఎత్తొద్దన్న మాట విన్న కలం కార్మికులు కలత చెందారు. తెలంగాణ ప్రాంతంలో మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవనం సాగించడాన్ని జీర్ణించుకోలేని బుద్ధిజీవులు ప్రత్యక్ష ఉద్యమంలో భాగస్వాములు కావాలని నిర్ణయించుకున్నారు. అలాంటి పరిస్థితుల మధ్య తెలంగాణ జర్నలిస్టులు స్వయం పాలన కోసం ఉద్యమించడానికి కంకణబద్ధులయ్యారు. 'తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు' అనే ట్యాగ్‌లైన్‌తో 2001 మే 31న ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కోసం 'తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం'ను స్థాపించారు. 14 ఏండ్ల మలిదశ ఉద్యమంలో అనేక సందర్భాల్లో ఉద్యమానికే టార్చ్ బేరర్ అయ్యారు. ఈ సంస్థ ఆవిర్భవించి 25 ఏండ్లు అయిన సందర్భంగా గతాన్ని ఓ సారి మననం చేసుకునే ప్రయత్నమే ఈ వ్యాసం. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఏర్పడిన సందర్భం రాజకీయంగా చాలా క్లిష్టమైనది. అప్పటికే కొంతమంది ప్రత్యేక తెలంగాణ కోసం వివిధ రూపాల్లో ఉద్యమాలు చేస్తున్నారు. నిర్బంధాలు ఎదుర్కొంటున్నారు. పట్టువదలకుండా ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆ తర్వాత చరిత్రను మలుపు తిప్పిన ఘటన టీఆర్ఎస్ ఆవిర్భావం. దాంతో ఉద్యమానికి ఓ దిక్సూచి దొరికినట్టు అయ్యింది. మేధో, సాహిత్య, సాంస్కృతిక రంగాల నుంచి కొంత మద్దతు దొరుకుతున్న సందర్భం. పలు ఆలోచనా స్రవంతులు కలిసి ఓ ప్రవాహం అవుతున్న నేపథ్యం. అదే సందర్భంలో కొద్దిమంది జర్నలిస్టుల సమాలోచనలతో ఈ సంస్థ ఏర్పడింది. తెలంగాణ లక్ష్య సాధనలో తనదైన ముద్ర వేసుకున్నది. చరిత్రలో తానూ ఓ భాగం అయ్యింది. తెలంగాణ రాష్ట్రం ఎందుకు? ఎవరి కోసం? స్వయం పాలన, ఆత్మగౌరవం తదితరాంశాలను వ్యక్తీకరిస్తూ తొలుత ఓ కరపత్రం వెలువరించింది ఈ ఫోరం. ఆ తర్వాత ఈ సంస్థే రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చింది. 2010-11 సంవత్సరాల్లో ఉస్మానియా యూనివర్సిటీలో నాటి ప్రభుత్వం చేసిన దమనకాండను ఖండించింది. అనుక్షణం విద్యార్థులకు అండగా నిలబడింది. సంస్థ అధ్యక్షులు అల్లం నారాయణ, చంటి క్రాంతి కిరణ్, పిట్టల శ్రీశైలం, కందుకూరి రమేష్ బాబు, రమణకుమార్, శశికాంత్, రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన

## తప్పిపోయిన పాప ను కుటుంబ సభ్యులకు అప్పగించిన 1టౌన్ బ్లూ క్లోట్స్ పోలీసులు






**రామగుండం,మే31.అక్షర టైమ్స్:** గోదావరిఖని పట్టణంలోని గాంధీ చౌరస్తాలో తప్పిపోయిన 5 సంవత్సరాల ఓ పాపను గోదావరిఖని 1టౌన్ బ్లూ క్లోట్స్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తప్పిపోయిన పాప సమాచారాన్ని ఆ ప్రాంతంలో ఉన్న కొంతమంది బ్లూ క్లోట్స్ సిబ్బంది కి సమాచారం అందించగా బ్లూ క్లోట్స్ సిబ్బంది వెంటనే స్పందించి చిన్న పాప తల్లితండ్రుల వివరాలు గుర్తించడం కోసం ఫోటో ను సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల్లో అప్లోడ్ చేయగా పాప బ్లూ క్లోట్స్ పోలీస్ సిబ్బంది వద్ద ఉన్నదనే సమాచారం తో పాప తల్లితండ్రులు పోలీస్ సిబ్బంది ని సంప్రదించగా పాపని తల్లితండ్రులకు అప్పగించడం జరిగింది. పాప ఎలా తప్పోయింది అని తెలుసుకొనగా పాప తల్లితండ్రులు లక్ష్మి నగర్ లో షాపింగ్ నిమిత్తం రాగా వారి వద్ద నుండి ఆడుకుంటూ పాప లక్ష్మి నగర్ నుండి గాంధీ చౌక్ వైపు దారి మరిచిపోయి రావడం జరిగింది. తప్పిపోయిన ఆ చిన్నారిని తల్లితండ్రులకు అప్పగించిన బ్లూ క్లోట్స్ సిబ్బంది తిరుపతి, నవీన్ లను 1టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తమ పాప ను అప్పగించిన 1 టౌన్ పోలీసులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## 25 వ జాతీయ సబ్ జూనియర్ వుషు ఛాంపియన్ షిప్




**రామగుండం,మే31.అక్షర టైమ్స్:** ఈ నెల 26/05/25 నుండి 31/05/25 వరకు తమిళనాడు లోని కె ఎస్ ఆర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ జరిగిన జాతీయ స్థాయి వుషు పోటీలో మన గోదావరిఖని విద్యార్థులు తెలంగాణ తరుపున పాల్గొనడం జరిగింది. ఇందులో ఒక విద్యార్థినిథౌలు (కాటాస్ ) ఫ్లెక్సిబుల్ వెపన్ అండర్ 12 విభాగంలో కోడం వైష్ణవి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది అందుకు గాను తెలంగాణ వుషు జనరల్ సెక్రటరీ ఉమర్ గారు జాయింట్ సెక్రటరీ సతీష్,వుషు పెద్దపల్లి జనరల్ సెక్రటరీ కుమార్, కోచ్ విష్ణు వర్ధన్ మరియు తల్లిదండ్రులు ఇలాంటి విజయాలు ఇంకా మన పెద్దపల్లి జిల్లా కు అందించాలని అందరూ మనస్పూర్తిగా అభినందించడం జరిగింది.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా





**శంఖవరం/ప్రత్తిపాడు,మే 31.అక్షర టైమ్స్:** ఎన్టీఆర్ భరోసా పేరిట రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్ ప్రభ రాజా పాల్గొన్నారు.జూన్ 1 న ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు అందించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నారు.అందులో భాగంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి,ఉత్తర కంచి గ్రామాలలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడారు.అధికారులు పెన్షన్ ఇంటికి తెచ్చి ఇస్తున్నారా అని లబ్ధిదారులను ఎమ్మెల్యే అడగడంతో ఇస్తున్నారని లబ్ధిదారులు తెలిపారు. అనంతరం శంఖవరం మండలం అచ్చంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్టకు హాజరయ్యారు.ఈ కార్యక్రమాల్లో ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకటరమణ,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ),సీనియర్ టీడీపి నాయకులు పర్వత సురేష్,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్,కొప్పన రాజా తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ తురిమెళ్ళ నాగయ్య మృతి కి పలువురు నివాళులు



**కనిగిరి,మే 31.అక్షర టైమ్స్:** కనిగిరి మండలం, పేరంగుడు కొత్తపల్లి గ్రామానికి చెందిన డీలర్ తురిమెళ్ళ నాగయ్య (65) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య, అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యరజాల బాల నారాయణ, ప్రకాశం జిల్లా మాల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకురి శాంతరాజు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పండిటి మోహన్, ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు స్వర్ణ యానాది, ఉపాధ్యాయులు ఆలూరి సిల్వకుమార్, దమ్ము మని రాజు, ప్రకాశం జిల్లా మాల జేఏసీ ప్రధాన కార్యదర్శి కొటికల బాలబాదుర్ల, కనిగిరి జేఏసీ నాయకులు దమ్ము శ్రీనివాసులు, నారాయణ నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మురళీకృష్ణ రాజు

ఆలయానికి 10,000 విరాళం అందజేత



**శంఖవరం,మే31.అక్షర టైమ్స్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో శంకవరం మండలం అచ్చంపేట గ్రామంలో గ్రామస్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయంలో శనివారం కనకదుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నేత, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణ రాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ముదునూరిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ముదునూరి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో నూతనంగా నెలకొల్పిన ధ్వజస్తంభం ప్రతిష్టహమోత్సవం లో పాల్గొని పూజలు నిర్వహించారు. నూతన ఆలయానికి 10,000 రూపాయలు విరాళంగా ముదునూరి అందజేశారు. ఈ సందర్భంగామురళీకృష్ణ రాజు మాట్లాడుతూ చల్లని తల్లి కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజల పైన,నియోజకవర్గ ప్రజల పైన కలకాలం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈగల గంగ, నక్క బాబి,కోలా తాతబాబు, బొల్లి నాగేశ్వరరావు, అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అచ్చంపేట గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

**శంఖవరం,మే31.అక్షర టైమ్స్:** సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శంకవరం మండలం అచ్చంపేట గ్రామంలో ధ్వజస్తంభం, కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



కార్యక్రమంలో తుని నియోజకవర్గ వైసిపి నాయకులు యనమల కృష్ణుడు, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం యనమల కృష్ణుడు, గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రామస్తులను, ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. గ్రామంలో శంకవరం మండలానికి చెందిన వైసిపి నాయకులు గిరిబాబు ను కలిశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గౌతు స్వామి, గ్రామ సర్పంచ్ బొట్టా చైతన్య, జడ్పిటిసి ఈగల అప్పారావు, నరాల శ్రీను, రామిశెట్టి ఏసుబాబు, సకురు గుర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సిపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా తోట శ్రీరాంజీ

సముచిత నిర్ణయం తీసుకున్నారని సంబరాల్లో మునిగిన జగ్గంపేట వైసీపీ యువత



**గోకవరం,మే31.అక్షర టైమ్స్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మాజీ మంత్రివర్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి తోట నరసింహ తనయుడు తోట శ్రీ రాంజీని నియమిస్తూ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ముఖ్యంగా వైసిపి యువత లో ఆనందం వెల్లివిరిసింది. తండ్రికి తగ్గ తనయుడిగా తోట శ్రీరామ్ జీ పార్టీని సమన్వయం చేస్తూ చురుగ్గా ముందుకు కదులుతున్న తీరు సీనియర్ రాజకీయ నాయకులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పెదనాన్న తోట వెంకటాచలం ఎమ్మెల్యేగా, అలాగే తండ్రి తోట నరసింహం ఎమ్మెల్యే గా,మాజీ మంత్రిగా, మాజీ ఎంపీగా,పార్టీ జిల్లా అధ్యక్షులుగా, పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ గా మరియు తాత మెట్ల సత్యనారాయణ మాజీ మంత్రిగా ఉభయగోదావరి జిల్లాలో రాజకీయంగా ఒక ముద్ర వేశారు.విలువలతో కూడిన వారి రాజకీయ వారసత్వాన్ని నిలబెడుతూ వారి ఔన్నత్యానికి తగ్గట్టుగా తోట శ్రీరాంజి చాలా హుందాగా రాజకీయాలు చేస్తున్నారని పార్టీ శ్రేణులు తోట శ్రీరాంజీ పనితీరు కొనియాడుతున్నారు.తండ్రి తోట నరసింహం తో కలిసి నియోజకవర్గం అంతా విస్తృతంగా పర్యటిస్తూ కార్యకర్తలు, నాయకులకు భరోసానిస్తున్న తోట శ్రీరాంజీ ని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర స్థాయి పదవితో గౌరవించడం చాలా సంతోషాన్నిన్నిచ్చిందని జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి.


## అక్బర్ నగర్ లో మొదలైన అభివృద్ధి పనులు




**రామగుండం,మే31.అక్షర టైమ్స్:** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశానుసారం ఎన్టిపిసి సిఎస్ఆర్ నిధులతో అంతర్గాం మండలం అక్బర్ నగర్ లో ప్రారంభమైన అభివృద్ధి కార్యక్రమాలు. ఈ కార్యక్రమంలో అయోధ్య ఠాకూర్, ఎన్టిపిసి టౌన్ ప్రెసిడెంట్ ఆసిఫ్ పాషా, అంతర్గం మండల్ మహిళా అధ్యక్షురాలు నజియా సుల్తానా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ పిడి హామీతో దీక్ష విరమించిన అంగన్వాడీ కార్యకర్త

అంగన్వాడి కార్యకర్త పద్మను తొలగింపును స్థానచలనంగా మార్చిన అధికారగణం



**శంఖవరం,మే31.అక్షర టైమ్స్:** శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రౌతులపూడి మండలం లోని రామకృష్ణాపురం అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్త పద్మ స్థానచలనంగా అధికార గణం మార్పు చేసిన వైనం. అంగన్వాడి కార్యకర్త పద్మ చేపట్టిన నిరాహార దీక్ష ఐదో రోజుకు చేరుకోవడంతో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయకుమారి తొలగింపు కాదంటూ ఇచ్చిన హామీతో దీక్ష విరమింప చేశారు. శంఖవరంలో గల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఆవరణలో నిరాహారదీక్ష శిబిరంలో దీక్ష చేస్తున్న పద్మకు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు, సభ్యులు తమ సంఘీభావం తెలిపారు. ఈ నేపథ్యంలో దీక్ష కొనసాగిస్తుండగా నాలుగవ రోజున అంగన్వాడీ కార్యకర్త పద్మ అస్వస్థతకు గురై, స్పృహ కోల్పోయిన సంగతి విధితమే. ఈ విషయం సోషల్ మీడియాలోనూ, పత్రికల్లోనూ హల్చల్ చేయడంతో ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబీ రాణి, జిల్లా అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి చంద్ర దీక్ష శిబిరానికి చేరుకుని, పద్మకు సంఘీభావం తెలిపారు. ఇదే సమయంలో పిడి విజయకుమారి దీక్షా శిబిరానికి చేరుకుని విధుల నుండి తొలగింపు కాకుండా, రౌతులపూడి మండలంలోని సార్లంక గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తగా నియమిస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఈ ప్రక్రియకు నెల రోజులు సమయం పడుతుందన్నారు. అనంతరం నిరాహార దీక్ష చేస్తున్న పద్మకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు బేబీ రాణి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్ కు ఎటువంటి అన్యాయం జరిగిన తమ యూనియన్ న్యాయం జరిగే వరకూ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్షురాలు రత్నకుమారి, కార్యదర్శి గెడ్డం బుల్లెమ్మ, కార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## మొదటిపేజీ తరువాయి

# పేదలకు నిత్యావసరాలు అందించడమే లక్ష్యం



గత ప్రభుత్వం మూసివేసిందని పవన్ అన్నారు. ఇంటింటికీ అందిస్తామని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారన్నారు. ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి రెండ్రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతో మంది పేదలు సరకులు అందక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని ఎదురు చూడాల్సి వచ్చేదని, చిరుద్యోగులు సెలవులు పెట్టుకోవాల్సి వచ్చేదని అన్నారు.ఇంటి వద్దకే సరుకులు: మిగిలిన రేషన్ బియ్యం, సరకులను అక్రమంగా తరలిస్తున్న విషయం సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపిందని తెలిపారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని విశాఖ, కాకినాడ పోర్టుల్లో పట్టుకుందన్నారు. వీటిని అరికట్టేందుకు రేషన్? దుకాణాల ద్వారా పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరకులు అందించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.

# గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



**ధార్మిక సంస్థలను భాగస్వాములు చేయాలి**

అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.గోశాల నిర్వహణ, పశువుల సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లో తుది మోడల్ ను ప్రభుత్వం ఖరారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు ఒక కన్ను బీఆర్ఎస్ అయితే రెండో కన్ను జాగృతి



తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పని చేసిందని బీఆర్?ఎస్? ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని శనివారం సాయంత్రం ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారని, రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పని చేస్తామని, ఒక కన్ను బీఆర్?ఎస్? అయితే, రెండోది జాగృతి సంస్థ అని పునరుద్ఘాటించారు. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోమని, కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే అని మండిపడ్డారు.ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా : ఈ రాష్ట్రానికి కేసీఆర్ ఏం చేశారో ప్రజలందరికీ తెలుసని, తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్ అని ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తామని, గోదావరి–కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయని అన్నారు."కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పాటయ్యింది. ఈ సంస్థను ప్రారంభించి 18 ఏళ్లు అవుతుంది. ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి ఆఫీస్? ఉండేది. ప్రస్తుతం బంజారాహిల్స్‌కు మార్చాం. ఇకపై ఇక్కడి నుంచే కార్యకలాపాలు కొనసాగిస్తాం. మేము చేసిన ఉద్యమాల వల్ల ఎన్నో జీవోలు వచ్చాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా జై తెలంగాణ అనాలి. అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్? 2వ తేదీన అయినా రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అనాలి".స్పష్టమైన ప్రకటన చేయాలి : బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని, నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారని చెప్పారు. తుపాకులగూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని కేసీఆర్? సూచించారని, ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పిందని అన్నారు. జూన్ 2న నదీ జలాలపై సీఎం రేవంత్? స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి ఫ్లెక్సీని పెట్టారు. కొత్త కార్యాలయంలోకి వెళ్లగానే కనిపించేలా బీఆర్ అంబేడ్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలే విగ్రహాలతో పాటు అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు.

# ధనిక రాష్ట్రాల కంటే ఏపీనే గ్రేట్

## మొదటిపేజీ తరువాయి

ఫించన్లను రూ. 3వేల నుంచి రూ. 4 వేలకు పెంచామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పింఛన్ల కోసం రూ. 34వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. పేదలకు ఎప్పటికప్పుడు పింఛన్లు పెంచిన ఘనత టీడీపీకే దక్కుతుందని ముఖ్యమంత్రి అన్నారు. మూడు నెలలకు ఒకసారి ఇచ్చే పింఛన్లలో అదనంగా 9,176 మందికి ఇచ్చామన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్లు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రతినెలా 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులతో పాటు 64 లక్షల మంది పింఛన్ దారులకు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. ఇక, గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని చంద్రబాబు విమర్శించారు. కానీ, కూటమి ప్రభుత్వం 71,380 మందికి వితంతు ఫించన్లు ఇచ్చినట్లు వెల్లడించారు. ధనిక రాష్ట్రాల కంటే ఏపీలోనే ఎక్కువ పింఛన్లు ఇస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ, మహారాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే అధిక పింఛన్లు పంపిణీ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. డయాబెటీస్ కారణంగా కాలు కోల్పోయిన పోలిశెట్టి దుర్గాప్రసాద్ అనే వ్యక్తికి కూడా ఈ నెల నుంచే పింఛన్ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, 16,347 టీచర్ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశానని, దాని అమలు చేసే దిశగా త్వరితగతిన ముందుకు వెళుతున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పెన్షన్ల కోసం రూ.34 వేల కోట్లను ఖర్చు చేశామన్నారు ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు . పేదలకు ఎప్పటికప్పుడు పెన్షన్లను పెంచిన ఘనత టీడీపీ కే దక్కుతుందన్నారు. మూడు నెలలకు ఒకసారి ఇచ్చే పింఛన్లలో అదనంగా 9,176 మందికి ఇచ్చామని తెలిపారు. దేశంలో ఉన్న మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో పెన్షన్లు ఇవ్వడం లేదని సీఎం చెప్పారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి చంద్రబాబు స్వయంగా నేడు పింఛన్లు అందించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా, చెయ్యేరులో ఉపాధి హామీ శ్రామికులు రత్నం, మరియమ్మకు పెన్షన్లు అందజేసిన సీఎం చంద్రబాబు అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు.ఇదే సందర్భంగా డయాబెటీస్ తో కాలు కోల్పోయిన పోలిశెట్టి దుర్గాప్రసాద్ తనకు వచ్చిన సమస్యను చంద్రబాబుకు దృష్టి తెచ్చారు.. కళాశాలలో ఫీజు కట్టకపోవడంతో కుమార్తెకు సర్టిఫికెట్లు అందలేదని వివరించారు.. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి సర్టిఫికెట్లు తీసుకుని ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని హామీ ఇచ్చారు. అలాగే దుర్గాప్రసాద్ కు ఈ నెల నుంచే పెన్షన్ మంజూరు చేస్తున్నానని




తెలిపారు.అనంతరం చెయ్యేరులో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ..పెన్షన్లు పెంచుతామని చెప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని అన్నారు. పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా కార్యక్రమాలు చేపడుతున్నామన్న ఆయన.. ప్రతినెలా 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులతో పాటే 64 లక్షల మంది పెన్షన్ దారులకు పెన్షన్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్లు పంపిణీ చేయడం పూర్తయిందని తెలిపారు. కొందరికి వారు పనిచేసే చోటే పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వం వితంతు పింఛన్ ఇవ్వలేదని దుయ్యబట్టారు. కూటమి సర్కార్ హయాంలో 71,380 మందికి వితంతు పింఛన్లు ఇచ్చినట్లు వెల్లడించారు. ధనిక రాష్ట్రాల కంటే ఏపీలోనే ఎక్కువ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలోనే ఎక్కువ పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, దివ్యాంగులు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఈ స్థాయిలో పెన్షన్లు ఇస్తున్నామన్నారు. మెగా డీఎస్సీ పై సీఎం చంద్రబాబు సంచలన ప్రకటన చేశారు. 16,347 పోస్టులతో త్వరలోనే అందరికీ ఉద్యోగాలు వస్తాయని స్పష్టం చేశారు. ఫైల్ పై మొదటి సంతకం చేశానని, దానిని అమలు చేసేందుకు ముందుకు వెళ్తున్నామని చెప్పారు..

# దేశభద్రతకు కవచంగా నారీశక్తి



## మొదటిపేజీ తరువాయి

వరకు దేశం తమ బిడ్డల ధైర్యసాహసాలపై పూర్తి నమ్మకంతో ఉంది. త్రివిధదళాల్లో మహిళలు కీలక బాధ్యతలు చేపడుతున్నారు. ఫైటర్ జెట్లు మొదలుకొని ఐఎన్ఎస్ విక్రాంత్ వరకు మహిళా అధికారులు సత్తా చాటుతున్నారు"."నౌకాదళానికి చెందిన ఇద్దరు మహిళలు 250 రోజుల సముద్ర యాత్రను పూర్తిచేశారు. సవాల్ ఎంత పెద్దదైనా భారత మహిళలు విజయం సాధిస్తారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కానీ సీమాంతర ఉగ్రవాదం కానీ నేడు భారత మహిళలు దేశభద్రతకు కవచంగా మారారు. దేవీ అహల్య పవిత్రభూమి నుంచి దేశంలోని నారీశక్తికి మరోసారి సెల్యూట్ చేస్తున్నాను" అని మోదీ తెలిపారు.భోపాల్‌లో నిర్వహించిన మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు.

# భారత యుద్ధ విమానాలకు నష్టం వాస్తవమే

## మొదటిపేజీ తరువాయి

అది 'పూర్తిగా అవాస్తవం' అని స్పష్టం చేశారు. భారత్ కోల్పోయిన యుద్ధ విమానాలపై సీడీఎస్ స్పందించడం ఇదే తొలిసారి కావావడం గమనార్హం.సీడీఎస్ మాట్లాడుతూ, 'విమానాలను కోల్పోవడం కంటే దానికి గల కారణాలు కనుగొనడం ముఖ్యం. అప్పుడే భారత సైన్యం తన వ్యూహాలను మరింత మెరుగుపరుచుకొని, తిరిగి దాడి చేయగలగుతుంది' అని జనరల్ చౌహాన్ పేర్కొన్నారు.ఈ నెల ఆరంభంలో పాకిస్థాన్‌తో జరిగిన నాలుగు రోజుల సైనిక ఘర్షణల్లో భారత్? తన యుద్ధ విమానాలను కోల్పోయిందా? అని జనరల్ చౌహాన్?ను అడగగా, ఆయన ఈ విధంగా తనదైన రీతిలో సమాధానం ఇచ్చారు.

**అణ్వాయుధాలు వాడాల్సిన అవసరం లేదు!**

అణు యుద్ధాన్ని ఆపానన్న డొనాల్డ్‌ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించడానికి జనరల్ చౌహాన్ నిరాకరించారు. అయితే 4 రోజుల భారత్–పాక్ ఘర్షణ అణుయుద్ధానికి ఏమాత్రం చేరువకాలేదని స్పష్టం చేశారు. అణ్వాయుధాలను వాడాల్సిన అవసరం లేకుండా సమస్యల పరిష్కారానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని ఆయన అన్నారు. భారత్ దాడులను అడ్డుకోవడంలో చైనా రక్షణ వ్యవస్థలు ప్రభావవంతంగా పనిచేశాయన్న పాక్? వాదనను ఆయన తోసిపుచ్చారు. చైనాకు సంబంధించిన రక్షణ వ్యవస్థలు సరిగ్గా పని చేయలేదని త్రిదళాధిపతి స్పష్టం చేశారు. భారీగా రక్షణ వ్యవస్థలు మోహరించిన పాక్ వాయుసేన స్థావరాలపైనే, మీటర్ కూడా తేడా లేకుండా అత్యంత కచ్చితమైన దాడులు చేశామని ఆయన స్పష్టం



చేశారు. ప్రస్తుతం సీడీఎస్ జనరల్ చౌహాన్ షాంగ్రి–లా డైలాగ్‌లో పాల్గొనడం కోసం సింగపూర్?లో ఉన్నారు.

# దేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

## మొదటిపేజీ తరువాయి

నైరుతి రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. అసోంలో ఐదుగురు మృతిచెందారు. మిజోరంలో ఇళ్లు కూలాయి. కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలోని చాలాప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది.

**బంగాళాఖాతంలో అల్పపీడనం**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జనజీవనం స్తంభించింది. రోడ్లు నదుల్ని తలపిస్తున్నాయి. అసోంలోని లఖింపుర్‌లో వరదలకు పశు వులు మృత్యువాతపడ్డాయి. గువాహటి వరదల్లో చిక్కుకున్న వారిని సహాయక బృందాలు రక్షించాయి. మిజోరంలోని లాంగ్ట్లాయ్ టౌన్‌లో కొండచరియలు విరిగిపడి ఓ హోటల్‌తోపాటు 5 ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో పలువురు చనిపోయినట్లు అనుమానిస్తున్నారు. శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయి.

**వాన దంచికొడుతోంది!**

అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, నాగాలాండ్, త్రిపుర, బెంగాల్ సహా కొన్నిప్రాంతాల్లో వాన దంచికొడుతోంది. మేఘాలయ తూర్పు ఖాసీహిల్స్ జిల్లాలో ముగ్గురు మరణించారు. ఈశాన్య రాష్ట్రాల్లో 20 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనావేసిన ఐఎండీ చాలా ప్రాంతాలకు రెడ్, ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. పర్వత ప్రాంతాలు కావడంతో ఎగువ నుంచి వర్షపునీరు దిగువకు ప్రవహిస్తోంది. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లు నీటమునిగాయి. అరుణాచల్‌లోని దపోరిజో ప్రాంతంలో సిగిన్ నదిలో ప్రవాహం పోటెత్తింది. కామెంగ్‌లో వరదల్లో చిక్కుకున్న వందలాది మందిని రక్షించారు. మియాంగ్ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది.

**కేరళను ముంచెత్తుతున్న వరదలు**

కేరళలో కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరువనంతపురం, కొల్లం, పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం,



ఇడుక్కి, ఎర్నాకుళం, త్రిస్సూర్, మలప్పురం, కోజికోడ్, కన్నూర్ జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. తిరువనంతపురంలోని లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు ఇళ్లలోకి చేరింది. వందలాది మంది పునరావాస కేంద్రాలకు వెళ్లారు. కాసరగోడ్‌లో మధువాహిని నది ఉప్పొంగింది. సమీప ప్రాంతాల ప్రజలు ఇళ్లపై అంతస్తులకు వెళ్లి తలదాచుకున్నారు. కోజికోడ్, కన్నూర్‌లో ప్రజలు ఇళ్లముందు చెక్క, రబ్బరు బోట్లను సిద్ధంగా ఉంచారు. కొట్టాయంలో 46, అలప్పుజ జిల్లాలో 26 సహాయక శిబిరాల్లో వందలమంది ఆశ్రయం పొందుతున్నారు. భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా కొచ్చిలోని కన్నమలీ, చెల్లనం ప్రాంతాల్లో సముద్రంలో అలలు జనావాసాల్లోకి పోటెత్తాయి. రెండు కాలనీలు నీటమునిగాయి. 250 మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు కర్ణాటక, మహారాష్ట్రసహా జమ్మూకశ్మీర్‌లో పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.

# ఐటీ రిటర్నుల గడువు పెంపు




ఆదాయ పన్ను చెల్లింపుదారులకు ఐటీ శాఖ శుభవార్తను అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను ఐటీ చెల్లింపులు గడువును సెప్టెంబర్ 15 వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. దీంతో అసెస్‌మెంట్ ఏడాది (ఏవై) 2025-26కిగాను జూలై 31 వరకు ఉన్న గడువును మరో నెలన్నర పెంచినట్టు అయింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. ఐటీఆర్‌లో మార్పులు చోటు చేసుకోవడం, యుటిలిటీ వ్యవస్థ అమలుకు అవసరమైన సమయాన్ని పరిగణనలోకి తీసుకున్న సీబీడీటీ ఐటీ గడువును పొడిగించింది. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఐటీ రిటర్నులు దాఖలు చేయడానికి ఐటీ శాఖ నిరంతరంగా కృషి చేస్తున్నదని, దీంట్లోభాగంగానే ఐటీ ఫామ్‌లో పలు మార్పులు చేసింది. ఈ నోటిఫై చేసిన ఐటీ ఫామ్‌తో చెల్లింపుదారులు సులభతరంగా, పారదర్శకతను పెంచడం, ఖచ్చితమైన సమాచారం అందించాలనే ఉద్దేశంతో సీబీడీటీ పలు మార్పులు చేసిన విషయం తెలిసిందే. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం కావడమే ఇందుకు కారణమని తెలిపింది. '2025-26 మదింపు సంవత్సరానికిగాను నోటిఫై చేసిన ఐటీఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా టెక్నాలజీని అప్‌డేట్ చేయడానికి సమయం పట్టింది. పన్ను చెల్లింపుదారులు ఎలాంటి అవాంతరాలు లేకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం ఈ గడువును పెంచినట్టు ఐటీ శాఖ తన ఎక్స్‌లో పేర్కొంది.

**రూ.50 లక్షల లోపు ఆదాయం..**

రూ.50 లక్షల లోపు ఆదాయం కలిగిన వ్యక్తిగత, హెచ్‌యూఎఫ్‌లు ఫామ్-1, 4తో ఐటీ రిటర్నులు దాఖలు చేయాల్సివుంటుంది. ప్రస్తుతం ఈక్విటీల నుంచి రూ.1.25 లక్షల వరకు దీర్ఘకాలిక మూలధన లాభాలు పొందిన సంస్థలు అటువంటి ఆదాయాన్ని ఐటీఆర్ 1, 4 ఫామ్‌లో చూపించుకోవచ్చును. గతంలో వీరు ఐటీఆర్-2ను దాఖలు చేయాల్సివుండేది. దీంతోపాటు 80సీ, 80జీజీ, ఇతర సెక్షన్ల కింద డిడక్షన్ క్లెయింకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పలు మార్పులు చేసింది. సాధారణంగా, ఐటీఆర్ ఫామ్‌లను ప్రతీ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నోటిఫై చేస్తుండగా, ఈసారి మాత్రం నూతన ఆదాయ పన్ను చట్టం ప్రవేశపెట్టడంతో ఆలస్యమైందని, దీంతో ఐటీ ఫామ్‌లలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయని సీబీడీటీ వర్గాలు పేర్కొన్నాయి.

# ఎల్‌ఐసీ లాభం 19,013 కోట్లు



దేశీయ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్‌ఐసీ) అంచనాలకుమించి రాణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను సంస్థ రూ.19,013 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.13,763 కోట్లతో పోలిస్తే 38 శాతం వృద్ధిని కనబరిచినట్టు పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2,50,923 కోట్ల నుంచి రూ.2,41,625 కోట్లకు తగ్గింది. దీంట్లో తొలి-ఏడాది ప్రీమియం వసూళ్లు రూ.13,810 కోట్ల నుంచి రూ.11,069 కోట్లకు తగ్గినట్టు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. అలాగే రెన్యూవబుల్ ప్రీమియం వసూళ్లు రూ.77,368 కోట్ల నుంచి రూ.79,138 కోట్లకు పెరిగాయి. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.8,84,148 కోట్ల ఆదాయంపై రూ.48,151 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా మంగళవారం సమావేశమైన కంపెనీ బోర్డు..ప్రతి షేరుకు రూ.12 తుది డివిడెండ్‌ను అందిస్తున్నట్టు ప్రకటించింది. అలాగే పాలసీహోల్డర్లకు రూ.56,190 కోట్ల బోనస్ చెల్లింపులు జరపనున్నట్టు పేర్కొంది. ఈ సందర్భంగా ఎల్‌ఐసీ ఎండీ, సీఈవో సిద్ధార్థ మొహంతీ మాట్లాడుతూ.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సవాళ్లు ఉన్నప్పటికీ వృద్ధిని నమోదు చేసుకున్నట్టు, తొలి ఆరు నెలల్లో ఆశాజనక పనితీరు కనబరిచినట్టు చెప్పారు. పలు ఉత్పత్తులను మళ్లీ విడుదల చేయడం కలిసొచ్చిందన్నారు. హెల్త్‌కేర్ రంగంలోకి అడుగపెట్టడంలో భాగంగా వాటా కొనుగోలుపై ఆయన స్పందిస్తూ..ప్రస్తుతం ఇది చర్చల దశలో ఉన్నదని, వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో బోర్డు నిర్ణయం తీసుకుంటుందన్నారు.

# కుప్పకూలాయి



ర్యాలీకి బ్రేక్‌పడింది. బ్యాంకింగ్, ఐటీ, వాహన రంగ షేర్లలో ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో వరుసగా రెండు రోజులుగా పెరుగుతూ వచ్చిన సూచీలు భారీగా నష్టపోయాయి. ఒక దశలో వెయ్యి పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 82 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 624.82 పాయింట్లు కోల్పోయి 81,551.63 వద్ద స్థిరపడింది. 30 సూచీల్లో 25 షేర్లు నష్టపోగా, కేవలం ఐదు సూచీలు లాభపడ్డాయి. మరో సూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 174.95 పాయింట్లు కోల్పోయి 24,826.20 వద్ద స్థిరపడింది. లాభాల్లో ప్రారంభమైన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాల్లోకి నెట్టాయి. దీంతో ఇరు సూచీలు ఒక్క శాతానికి పైగా కోల్పోయి, చివర్లో భారీ నష్టాలను తగ్గించుకోగలిగాయి. పారిశ్రామి, తయారీ రంగ గణాంకాల విడుదలకుముందు మదుపరులు ముందస్తుగా అమ్మకాలకు మొగ్గుచూపడం సూచీల నష్టాలకు ప్రధాన కారణమని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. బుధవారం పారిశ్రామిక, తయారీ రంగ గణాంకాలతోపాటు ఈ వారం చివర్లో దేశ జీడీపీ గణాంకాలు కూడా విడుదలకానున్నాయి. సూచీల్లో అల్ట్రాటెక్ సిమెంట్ గరిష్ఠంగా 2.21 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు ఐటీసీ 2 శాతం, టాటా మోటర్స్, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్, మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్‌లు నష్టపోయాయి

## ఐటీ రిటర్న్స్ ఫైలింగ్ కోసం గడువు పొడిగింపు




ఆదాయం పన్ను శాఖ కీలక ప్రటకన చేసింది. ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్లు కోసం ఫైలింగ్ తేదీ గడువును పెంచారు. 2025-26 సీజన్ కోసం ఐటీ రిటర్న్లు దాఖలు కోసం జూలై 31 నుంచి గడువును సెప్టెంబర్ 15వ తేదీ వరకు పెంచినట్లు ఐటీశాఖ చెప్పింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్(సీబీడీటీ) ఇవాళ ఓ ప్రకటన రిలీజ్ చేసింది. ఐటీఆర్ దాఖలు విషయంలో విస్తృత స్థాయిలో మార్పులు జరిగాయని, అయితే కొత్త తరహా ఐటీఆర్‌ను తెలుసుకునేందుకు గడువును పెంచుతున్నట్లు ఐటీశాఖ పేర్కొన్నది. పన్నుదారులకు సరళమైన రీతిలో ఫైలింగ్ జరిగేందుకు గడువును పెంచుతున్నట్లు వెల్లడించారు. దీనిలో భాగంగానే జూలై 31 వరకు ఉన్న ఐటీఆర్ ఫైలింగ్ తేదీని సెప్టెంబర్ 15కు పొడిగిస్తున్నట్లు సీబీడీటీ తెలిపింది. ఐటీ రిటర్న్లు ఫైలింగ్ కోసం గడువు పొడిగింపు ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్లు ఫైలింగ్ తేదీ గడువును పెంచారు. ఐటీ రిటర్న్లు దాఖలు కోసం జూలై 31 నుంచి గడువును సెప్టెంబర్ 15వ తేదీ వరకు పెంచినట్లు ఐటీశాఖ చెప్పింది. దీనిపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్(సీబీడీటీ) ఇవాళ ఓ ప్రకటన రిలీజ్ చేసింది. .

## వోల్వో కార్ల కంపెనీలో 3000 మంది ఉద్యోగుల తొలగింపు




ఫ్రాంక్‌ఫర్ట్: స్వీడెన్‌కు చెందిన వోల్వో కార్ల కంపెనీ సుమారు మూడు వేల మంది ఉద్యోగులను తొలగించనున్నది. ఖర్చులను తగ్గించే ఉద్దేశంతో ఆ కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నది. వాణిజ్య ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చిత వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొన్నది. స్వీడెన్‌లో ఉన్న సుమారు 1200 మంది వర్కర్లను తొలగించనున్నారు. ఇక ఆ దేశంలోనే పనిచేస్తున్న మరో వెయ్యి మంది కన్సల్టెంట్లను కూడా తొలగించేందుకు ఆ కంపెనీ నిర్ణయించింది. ఇక మిగితా జాబ్‌లన్నీ ఇతర దేశాల్లో ఊడనున్నాయి. ఎక్కువ శాతం ఆఫీసు పొజిషన్లలో ఉన్నవారిని తొలగిస్తారు. తాము ప్రకటించిన నిర్ణయాలు కష్టమైనవని, కానీ బలమైన నిర్మాణంచేపట్టేందుకు అవే కీలకమైన అడుగులు అని వోల్వో కార్ల కంపెనీ సీఈవో హకన్ సామ్యుల్సన్ తెలిపారు. ఆటోమోటివ్ పరిశ్రమ సవాళ్లను ఎదుర్కొంటున్నదని, నగదు రాకను పెంచాలని, అదే విధంగా ఖర్చులను

## ఎ ఈ ఏడాది 5 వేల నియామకాలు గుడ్‌న్యూస్ చెప్పిన ఇ-కామర్స్ దిగ్గజం




ఎ ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, టారిఫ్ వార్, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి ప్రపంచ వ్యాప్తంగా కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. అయితే, వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ మాత్రం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈ ఏడాది వేల సంఖ్యలో నియామకాలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది 5 వేల మందిని నియమించుకోనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని తాజాగా కంపెనీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్లిప్‌కార్ట్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సీమా నాయర్ ఈ నియామక ప్రణాళికలను ప్రకటించారు. క్విక్ కామర్స్, ఫిన్‌టెక్, కృత్రిమ మేధ రంగాల్లో విస్తరణపై దృష్టి సారించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే 'మినిట్స్' పేరిట క్విక్ కామర్స్ సేవలు అందిస్తున్న ఫ్లిప్‌కార్ట్ తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తోంది. వినియోగదారులకు వేగవంతమైన డెలివరీ సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. యూపీఐ పేమెంట్స్ జరిపేందుకు సూపర్.మనీ పేరుతో తీసుకొచ్చిన అప్లికేషన్‌పై దృష్టి సారించింది. ఈ విభాగాల్లో డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నూతన నియామకాలు చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.




# భారీగా తగ్గిన పుత్తడి

గత నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు భారీగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టడంతో దేశీయంగా దిగొచ్చాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.98,500గా నమోదైంది. ఈ విషయాన్ని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.800 దిగొచ్చి రూ.98 వేలుగా నమోదైంది. బంగారంతోపాటు వెండి ధరలు కూడా భారీగా దిగొచ్చాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి రూ.1,370 తగ్గి రూ.99 వేలుగా నమోదైంది. ఔన్స్ గోల్డ్ ధర 45 డాలర్లు కరిగిపోయి 3,296.92 డాలర్లుగా నమోదైంది.

# ఎన్‌ఎండీసీ ఆశాజనకం

ఎన్‌ఎండీసీ ఆశాజనక ఆర్థిక ఫలితాలు నమోదు చేసుకున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను సంస్థ రూ.1,482 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఇనుప ఖనిజం, పెల్లెట్లు అత్యధికంగా అమ్మకాలు నమోదు చేసుకోవడం వల్లనే లాభాల్లో రెండంకెల వృద్ధి నమోదైంది. కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 9 శాతం ఎగబాకి రూ.7,497.17 కోట్లకు చేరుకున్నది. వీటిలో ఇనుప ఖనిజం అమ్మకంతో రూ.6,350.49 కోట్ల నిధులు సమకూరగా, ఇతర మినరల్స్ విక్రయించడంతో రూ.662 కోట్ల నిధులు సమకూరాయి. రూపాయి ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.1 తుది డివిడెండ్‌ను బోర్డు ప్రతిపాదించింది.

# విదేశీ పెట్టుబడులు డౌన్




విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆకట్టుకోవడంలో కేంద్రం పూర్తిగా విఫలమవుతున్నది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఏడాది ప్రాతిపదికన 24.5 శాతం తగ్గి 9.34 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. 2023-24 ఏడాది ఇదే త్రైమాసికంలో భారత్‌లోకి 12.38 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. అంతర్జాతీయ దేశాల ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో దేశీయంగా పెట్టుబడులు పెట్టడానికి విదేశీ ఇన్వెస్టర్లు వెనుకంజవేస్తున్నారు. కానీ, 2024-25 ఆర్థిక సంవత్సం మొత్తానికి ఎఫ్‌డీఐలు 13 శాతం పెరిగి 50 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. సింగపూర్ నుంచి అత్యధికంగా 14.94 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు రాగా, మారిషస్ నుంచి 3.73 బిలియన్ డాలర్లు, అమెరికా నుంచి 5.45 బిలియన్ డాలర్లు, నెదర్లాండ్స్ నుంచి 4.62 బిలియన్ డాలర్లు, యూఏఈ నుంచి 3.12 బిలియన్ డాలర్లు, జపాన్ నుంచి 2.47 బిలియన్ డాలర్లు, బ్రిటన్ నుంచి 795 మిలియన్ డాలర్లు, జర్మనీ నుంచి 469 మిలియన్ డాలర్ల మేర ఎఫ్‌డీఐలు వచ్చాయి. మొత్తం ఎఫ్‌డీఐల్లో సింగపూర్ వాటా 30 శాతంగా ఉండగా, మారిషస్ వాటా 17 శాతం, అమెరికా వాటా 11 శాతంగా ఉన్నది. ట్రేడింగ్, టెలికాం, ఆటో, నాన్-కన్వెన్షనల్ ఎనర్జీ, కెమికల్స్ రంగాల్లోకి పెట్టుబడులు వచ్చాయి.

# బీఎస్‌ఎన్‌ఎల్ లాభం 280 కోట్లు




ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్‌ఎన్‌ఎల్ మరోసారి లాభాల్లోకి వచ్చింది. వరుసగా రెండోసారి మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.280 కోట్ల నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ.849 కోట్ల నష్టాన్ని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. 18 ఏండ్ల తర్వాత వరుస త్రైమాసికాల్లో లాభాలను ప్రకటించడం ఇదే తొలిసారని కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాధిత్యా సింధియా తెలిపారు. 2007 తర్వాత వరుస త్రైమాసికల్లో లాభాలను నమోదు చేసుకోవడం విశేషమన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలోనూ సంస్థ రూ.262 కోట్ల లాభాన్ని గడించిన విషయం తెలిసిందే. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వ సహాయ సహకారాలు అందించడం వల్లనే లాభాల్లోకి రాగలిగామని బీఎస్‌ఎన్‌ఎల్ సీఎండీ ఏ రాబర్ట్ జే రవి తెలిపారు.

# ఫోక్స్‌వ్యాగన్ గోల్ఫ్ జీటీఐ మాడల్




ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ ఫోక్స్‌వ్యాగన్ దేశీయ మార్కెట్‌కు మరో మాడల్‌ను పరిచయం చేసింది. నూతన గోల్ఫ్ జీటీఐ పేరుతో విడుదల చేసిన ఈ మాడల్ ధరను రూ.53 లక్షలుగా నిర్ణయించింది. ప్రీమియం విభాగాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నూతన వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఫోక్స్‌వ్యాగన్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ నితిన్ కోహ్లీ తెలిపారు. 12.9 ఇంచుల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, 10.2 ఇంచుల డిజిటల్ కాక్‌పిట్, అన్ని కాలలను కంట్రోల్ చేసుకునే విధంగా టెక్నాలజీ, ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, లెవల్-2 అడాస్‌తో పాటు మరిన్ని ఫీచర్స్‌తో ఈ కారును తీర్చిదిద్దింది. కేవలం 5.9 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ మాడల్ గంటకు 250 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 8330911110 , 8330922220 , E-mail : akshratimes@gmail.com